# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 12 Issue 7 జూలై 2022



మనుష్యులు మీ సత్క్రియలను చూచి
పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు
వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి.

(మత్తయి 5:16)

# ప్రథమ పంక్తి...

## మిషన్ యోచిత సంఘం లేచును గాక!

మన సంఘాలు తరచుగా పేదవారికి సహాయం చేయడంలోనూ, రోగస్థులను దర్శించడంలోనూ, బాధపడుతున్న వారికై ప్రార్థిస్తూ ఆదరించడంలోనూ, అనేకమంది జీవితాల్లోని- వివాహం, పుట్టుక, మరణం, ఇతర సంతోషకరమైన పరిస్థితులలో భాగస్వాములు అవ్వడంలోనూ తమని తాము పరిమితి చేసుకుంటూ ఉన్నాయి. జీవించి ఉన్నవారి చుట్టూ తిరుగుతూ, నశించిపోతున్న వారిని మరిచిపోయే గొప్ప అపాయంలోనికి మన సంఘాలు జారిపోతున్నాయి. యేసుక్రీస్తు గొప్ప ఆజ్ఞ యొక్క స్ఫూర్తిని సంఘాలు కోల్పోయినప్పుడు, అవి వాటి ఉనికి ఉన్న కారణాన్ని కోల్పోయినట్లు అవుతుంది.

దేవుడు, మిషనరీ దేవుడు అనే విషయాన్ని మనం ఎప్పుడూ మరచిపోరాదు.

బైబిలు మిషనరీ గ్రంథం, సువార్త మిషనరీ సందేశం, సంఘం మిషనరీ సంస్థ. ఎప్పుడైతే సంఘము మిషనరీ స్ఫూర్తిని వదిలి వేస్తుందో అది దేవుని మోసపుచ్చినట్లు అవుతుంది. మన సంఘాలు మిషన్ కేంద్రితం కానప్పుడు, అవి క్రీస్తు కేంద్రిత సంఘాలు కానేరవు.

మరి ముఖ్యంగా సంఘానికి అనేక బాధ్యతలు ఉంటాయి. అయితే దాని మిషన్ ఒకటే- సర్వలోకానికి సువార్త చాటడం (మత్తయి 28:19,20). సంఘాలు తమ మిషనరీ పిలుపును విజయవంతంగా పూర్తి చేయడానికి వాటికి మిషన్‌ల అవసరం ఉన్నది. అయితే సువార్త అందని వారికి సువార్తను అందించే నిబద్ధత విషయంలో సంఘాలకు అతి హీన రికార్డు/చరిత్ర ఉన్నది. సంఘాలను తయారుచేయాలనే ఆదేశాలు కలిగిన మిషన్ సంస్థలు, ఆ సంఘాలు మిషన్‌లకు సహకరించేలా ఆదేశాలు రూపొందించాలి. చరిత్రలో చూసినప్పుడు మిషన్ ఉద్యమాన్ని అత్యధికంగా ముందుకు తీసుకెళ్లిన వారు సంఘంలో స్ఫూర్తి పొందిన వ్యక్తులు మాత్రమే. వీరు ప్రత్యేకమైన లక్ష్యాలతో సువార్త చేరని వారికి సువార్త అందించే బాధ్యత తీసుకున్నారు. ఈ విషయంలో మొదటి స్థానం సంఘం ఎంత విజయవంతమైంది. ఎందుకంటే, అది సంఘంలోని ప్రతి సభ్యునికీ మిషన్ జీవం పోసింది. క్రీస్తు శరీరంగా పిలవబడే సంఘం, తమలోని ప్రత్యేక ఆత్మవరాలు గల సభ్యులను ఆయా ప్రత్యేక పరిచర్యల కొరకు వేరుపరచటం ఈ కీలక మిషనరీ కాలంలో ఎంతో అవసరం, ముఖ్యం. తద్వారా సంఘం తనకు మిషన్‌కు మధ్య ఉన్న సంబంధబాంధవ్యాలను వృద్ధి చేసుకోగలుగుతుంది. ప్రతి విశ్వాసి మిషన్ పిలుపు కలిగి ఉండలేడు. కానీ, ప్రతి విశ్వాసీ మిషన్‌లో రెండు విధాలుగా భాగస్వామి అవ్వగలడు. అవి- ప్రార్థన, ఆర్థిక సహాయం.

దేవుడు, ప్రపంచాన్ని సువార్తీకరించాలని కోరుతున్నప్పుడు- సంఘ సభ్యులమైన మనం, మిషన్ గురించి ప్రార్థించడానికి, దానికి సహకరించడానికి వ్యతిరేకించినప్పుడు, మనము దేవుని చిత్తాన్ని సూటిగా వ్యతిరేకించిన వారమవ్వడం లేదా? మనం మిషన్‌ల సమస్యల విషయంలో భాగస్వాములుగా ఉంటున్నామా లేక మిషన్‌లకు పరిష్కారంగా ఉంటున్నామా? ఎప్పుడైతే క్రైస్తవులు సంఘానికి కాక మిషన్‌కు సువార్తకు ప్రాముఖ్యతనిస్తారో అప్పుడు సంఘానికి మిషన్‌కు మధ్య ఉన్న స్పర్ధ తొలగిపోతుంది. తత్ఫలితంగా సంఘము, మిషన్ కలిసి యేసుక్రీస్తు మాత్రమే ఇవ్వగలిగిన పరలోక రక్షణ సువార్త అందని వ్యక్తులను చేరే విషయంలో తగిన విధానంలో పరిచర్య చేయగలుగుతాయి.

– **జె .జె. హారిస్** (సమాచార విభాగం)

**అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు. 1 పేతురు 2:9**

**సంఘం, క్రీస్తులో ఉన్నట్లైతే, ఆమె మిషన్‌లో పాల్గొంటుంది. మిషనరీ గుణలక్షణాలే ఆమె సంపూర్ణ అస్తిత్వాలు అవుతాయి. ఆమె నడత, మాటలు సైతం అవిశ్వాసులను ఒప్పిస్తాయి. వారి అజ్ఞానాన్ని, మూర్ఖత్వాలను అణచివేస్తాయి.**
**- డేవిడ్ బోష్**

**కోత విస్తారముగా ఉన్నది గాని పనివారు కొద్దిమందియే. కాబట్టి కోత యజమానుని తన కోతకు పనివారిని పంప వేడుకొనుడి. లూకా 10:2**

**సంఘం, మిషన్ ఒకదానికొకటి సహాయ సహకారాలు అందించుకుంటూ సమాజానికి విస్తృత సేవ చేయాలనే ముఖ్య ఉద్దేశాన్ని నొక్కి వక్కాణిస్తూ, దేవుడు ఆ రెంటినీ పెంతెకొస్తు దినాన ప్రారంభించారు. - సామ్ కమలేశన్**

స్నేహితుల సావార్త్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.
మిత్రుల మిషనరీ సమాచారం ఎఫ్.ఎమ్.పి.బి. అధికారిక మాసపత్రిక.
దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది.
ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది.
ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

**For remarks, recommendations and requests**
**feedbackfmpb@fmpb.org**


**ప్రచురణ - సంపాదకుడు**
**ఎస్. సుదర్శన్ థామస్ జయరాజ్**

# FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |



H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in



**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



క్రీస్తు సువార్త చేరని వారందరికీ సువార్త అందించే పరిచర్యలో ప్రియ భాగస్వాములై ఉన్న మీకందరికీ యేసుక్రీస్తు వారి శక్తి గల నామములో శుభములు తెలియజేస్తున్నాను.

మన విశ్వాసం, ఆత్మీయ ఎదుగుదలకు దైవ వాక్యమే ఊపిరి. పరిశుద్ధాత్ముడు, దేవుని పిల్లలు దేవుని వాక్యం కొరకు తృష్ణగొనేలా చేస్తారు. అయితే వారు దైవవాక్యాన్ని బైబిల్‌లో నుండి లోతుగా చదివి, ధ్యానించి, శోధించి తెలుసుకునేందుకు బదులుగా, ఇక్కడ అక్కడ నుండి వాక్యాలు విని, తీసుకుని తమ ఆకలిని తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. “జనులు యెహోవా మాట వెదకుటకై ఈ సముద్రము నుండి ఆ సముద్రమువరకు ఉత్తర దిక్కు నుండి తూర్పు దిక్కువరకును సంచరించుదురు గాని అది వారికి దొరకదు” అని ఆమోసు 8వ అధ్యాయం, మరి ముఖ్యంగా 12వ వచనం తెలియజేస్తోంది. అనేకానేక తప్పుడు బోధనలు సిద్ధాంతాల మధ్య దైవ సత్యాన్ని తెలుసుకొని దేవునిలో స్థిరంగా నిలబడటానికి మనం వాక్యాన్ని శ్రద్ధగా వెతకాలి. ప్రభువు దినాన మనమందరము ఆయనయెదుట నిందారహితులగా నిలబడగలిగుదుము గాక.

ఎఫ్ఎంపిబి పరిచర్య మే నెల రెండవ భాగం, జూన్ నెలలలో ఎంతో ఫలభరితంగా, ఆశీర్వాదకరంగానూ కొనసాగింది.

## గుజరాత్ రాష్ట్రంలోని కావంత్ స్థల రిజిస్ట్రేషన్

గుజరాత్‌లోని కావంత్‌లో భిల్ విశ్వాసుల పిల్లల కొరకైన హాస్టల్‌ను మనం అనేక సంవత్సరాలుగా అద్దె భవంతిలో నిర్వహిస్తున్నాం. అనేక సంవత్సరాల ప్రార్థనల అనంతరం, దేవుడు అవసరార్థులైన ఆ పిల్లలకై హాస్టల్ నిర్మాణార్థం విశాలమైన స్థలాన్ని అనుగ్రహించారు. ఈ స్థలం కొనుగోలుకై స్థానిక భిల్ సంఘాల వారు పాతిక లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. జూన్ నెలలో ఎఫ్ఎంపిబి వారి పేరున ఈ స్థల రిజిస్ట్రేషన్ జరిగింది.

## 2022 తమిళనాడు వార్షిక సదస్సు

2022 తమిళనాడు వార్షిక సదస్సును జూన్ నెల 2వ తారీకు ఉదయాన, అత్యధిక ఆత్మీయ బలాధిక్యతతో ప్రారంభించాము. సిఎస్ఐ ‘తిరునల్వేలి డయోసిస్ బిషప్ గారైన రైట్ రెవరెండ్ ఏ.ఆర్.జి.ఎస్.టి బర్నబాస్ గారు ఈ సదస్సును ప్రార్థనతో అధికారపూర్వకంగా ప్రారంభించారు. మా అంచనాలకు మించి, 2957 మంది ఈ సదస్సుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మిషన్ ఫీల్డులలో సువార్త చేరని వారికి సంబంధించిన అవసరాలను, మన మిషనరీలు- విశ్వాసులు తెలియజేశారు. మూడో తారీకు నిర్వహించిన ‘ఉపవాస ప్రార్థన దినం’ ఎంతో ఆశీర్వాదకరం అయ్యింది. పిల్లల కొరకు ఆహారం సిద్ధపరచినా, 60 మంది పిల్లలు తాము సైతం ఉపవాసం ఉంటామని తెలియజేసి ఉపవాసం ఉన్నారు.

## అమృత్సర్ డయోసిషన్ కౌన్సిల్

అమృత్సర్ డయోసిషన్ బిషప్ గారైన రైట్ రెవ. పీకే సమంత్ రాయ్ గారు, ఎఫ్ఎంపిబి వారిని తమ కౌన్సిల్ సమావేశానికి హృదయపూర్వకంగా ఆహ్వానించారు. నేను వార్షిక సమావేశంలో ఉండవలసి వచ్చింది కనుక ఈ సమావేశానికి ఎఫ్ఎంపిబి వారి తరఫు నుండి వాయువ్య జోన్

సెక్రటరీ గారైన రెవ. జాన్ కుమార్ గారు హాజరయ్యి, ప్రధాన కార్యదర్శి గారి శుభాభివందనలను చదివి వినిపించారు.

## ఆత్మీయ కూడిక

ప్రతి సంవత్సరం, మిషనరీలు, వారి వారి కుటుంబ సభ్యులు జోన్ల వారీగా కలసుకుని ఆత్మీయ నూతనోత్తేజం పొందుటను, ఎఫ్ఎంపిబి వారు ఎంతగానో ప్రోత్సహిస్తారు. జమ్మూ కాశ్మీర్ పర్వతాల నడుమ, వాయువ్య జోన్ మిషనరీల కుటుంబ సమ్మేళనానికి నేను జూన్ నెల 7, 8 తారీకులలో హాజరయ్యాను. సువార్తీకరణ ఉద్యమంలో ముందుండి పోరాడే ఈ మన సహ భాగస్వాముల ను కలసుకుని, వారి సహవాసాన్ని ఎంతగానో ఆస్వాదించాను.

## ఇంటర్వ్యూ - పునరుశ్చరణ

జూన్ నెల 14న చెన్నైలో నిర్వహించబడిన ఇంటర్వ్యూలకు 26 మంది హాజరయ్యారు. గతంలో ఎంపికైన 6గురు తో పాటు, వీరి నుండి 14 మంది అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. దేవుడు,ఈ సంవత్సరంలో, ఇప్పటి వరకు 20 మంది మిషనరీలను అనుగ్రహించారు. తన ద్రాక్ష తోటలో పని చేయుటకు కావలసిన పని వారిని తోట యజమానుడైన దేవుడు అనుగ్రహించుటకై ప్రార్థించండి.

## ఉత్తరార్ధ సువార్తిక లూథరన్ సంఘ పరి శీలకుని నియామకం.

జూన్ 15 వ తారీకున, జార్ఖండ్లోని ధుమ్కాలో ఎన్ఇఎల్సి 6వ పరిశీలకునిగా రైట్ రెవ ఇషిలాష్ బసుమాతరి గారిని నియమించడం జరిగింది. ఆ సంఘ మాజీ పరిశీలకులైన రైట్ రెవ బాజెల్ ముర్ము గారి కాలంలో ఆ సంఘంతో ఎఫ్ఎంపిబి వారి సంబంధబాంధవ్యాలు, భాగస్వామ్యం నూతన శిఖరాలను చూడడంతో, ఆ సంఘంతో మనవారి కి మంచి అవినాభావ సంబంధాలు ఏర్పడ్డాయి. ఆ కార్యక్రమానికి హాజరైన మన జార్ఖండ్ సంతాల్ పరిచర్యా ఫీల్డు నాయకులు, మన ప్రధాన కార్య దర్శి గారి అనుభవనాలను చదివి, ఆ సంఘం కొరకు, పరిశీలకుని కొరకు ప్రార్థనలు చేశారు.

## దావర్ ఇంటర్నేషనల్

జూన్ 11 వ తారీకున, దావర్ ఇంటర్నేషనల్ వారు మన కార్యాలయాన్ని సందర్శించారు. వారు తమ ప్రపంచస్థాయి స్టూడియోలో, లేఖనాలను శ్రవణ మాధ్యమంలో మన విశ్వాసులు ఉపయోగార్థమై నమోదు చేయతలిచారు. ఇప్పటి వరకు ఇందుకై ప్రాథమికంగా, 6 భాషలను గుర్తించడం జరిగింది.

## యుఇఎస్ఐ సమావేశం

జూన్ 17వ తారీఖున, యూనియన్ ఆఫ్ ఇవాంజె లికల్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా వారు - ఎఫ్ఎంపిబి వారు తమ తమ సంస్థల సభ్యుల ఆమోదాను- సారంగా, సంయుక్త అంగీకార పత్రాలపై సంతకాలు చేయడం జరిగింది.

జులై నెలలో నిర్వహించబోయే కార్యక్రమాల ను గురించి మీరు తప్పక ప్రార్థించగలరు. కొన్ని కార్యక్రమాల వివరాలను తెలియజేస్తున్నాను:

జులై నెల 8, 9 తారీకులలో తిరుచ్చి- తంజావూరు, తమ వారి మిషన్ ఫెస్టివల్ కూడికలలో వాక్యమందించడం కొరకు నన్ను ఆహ్వానించారు. ఆ తర్వాత జూలై 13-20 వరకు, జార్ఖండ్ ఫీల్డులలోని వివిధ కార్యక్రమాలలో పాల్గొనబోవుచున్నాను. 15వ తారీఖున, ధుమ్కాలో ఎన్ఇఎల్సి నూతన పరి శీలకునితో సమావేశం ఉన్నది.

జూలై నెలాఖరులో, నాగపూర్లో 3 రోజుల, ఫీల్డ్ జోనల్ కార్యదర్శుల సదస్సు సమావేశ ఏ ర్పాట్లు జరుగుచున్నవి. భారతదేశానికి సువార్త అందించుటకై మీ ప్రార్థనలను ఆశిస్తున్నాను.

దేవుని పరిచర్యలో మీ సహ ప్రయాణికుడు



**రెవ. జాన్ బెర్లిన్. యస్.**

# మిషనులకై సంఘాలు లేచును గాక!



"ఓ సంఘమా, లెమ్ము", అన్నదే నేటి పిలుపై ఉన్నది. "నీవు మరల మమ్మును బ్రతికింపవా" (కీర్తన 85:6బి) అని కీర్తనకారుడు ఎలుగెత్తి మొర పెడుతున్నాడు. "యెహోవా, నీవు నీ దేశము యెడల కటాక్షము చూపియున్నావు" (కీర్తన 85:1 ఏ)... "నీవు మరల మమ్మును బ్రతికింపవా" (కీర్తన 85:6బి) దైవానుగ్రహ ఉజ్జీవాలే ఇక్కడి మూలాంశాలు. జీవిత ఉజ్జీవమే ఇక్కడి ముఖ్యాంశం. ఉజ్జీవం అంటే, "గత మహిమను, నిబద్ధతను వెనక్కితిరిగి తీసుకురావడమే". సంఘమనే మనకు ఉజ్జీవం తిరిగి రావాలి అంటే- "సంఘమనే మనం, జీవంతో లేచి నిలబడాలి". జీవరహిత స్థితిలో ఉన్న మనం, జీవమనే ఉన్నతస్థాయికి లేచి నిలబడాలి. ఉన్నత ఉజ్జీవాన్ని పొంది ఆనందించగలిగే ఆధిక్యతను ఆ లేచిన ఉన్నత స్థాయి మనకు అందిస్తుంది.

తిరిగి జన్మించిన అనుభవం గల ప్రతి విశ్వాసి ఈ ఉజ్జీవమనే వ్యక్తిగత అనుభవాన్ని కలిగి ఉన్నప్పుడు, అతను విశ్వాస బృందమనే సంఘ చక్రానికి ఇరుసు శీల వలె తయారవుతాడు. అదేవిధంగా ప్రతి వ్యక్తి యొక్క ఉజ్జీవం, విశ్వాసులందరి ఉమ్మడి ఉజ్జీవ దర్శనానికి కారణం అవుతుంది. అంతేకాదు, ఆ ఉజ్జీవం అనేక మందికి ప్రేరణను ఇస్తూ, వేలాదిమంది దైవ రాజ్యంలో చేరడానికి బలోపేత చోధక శక్తి అవుతుంది. మరియు అది "విస్తృతస్థాయి దృష్టిని" వృద్ధి చేసి, క్రీస్తు సువార్త అనేకమంది నశించు ఆత్మలకు చేరునట్లు దోహదపడుతుంది.

ముందు మాట్లాడుకున్న వాక్యాల వెలుగులో మన సంఘంలోనూ, జీవితంలోనూ మన పరిస్థితి ఏమిటో, ఎక్కడో ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుందామా! మనమున్న ప్రస్తుత కాలమాన పరిస్థితులలో, విశ్వాసులు ఏవిధంగా లేచి, గొప్ప ఉజ్జీవంతో ఎలా వెలుగొందాలి? ఇందుకు అవసరమైన రెండు మౌలిక విషయాలను అర్థం చేసుకుందాం:

## 1) దైవవాక్యం

మన వ్యక్తిగత జీవితాల్లో మరియు సంఘ - సహవాస విశ్వాసుల జీవితాల్లోని ముఖ్య జీవన శైలులను, మలుపులను తిప్పడానికి ఉప-యోగపడే సాధకంగా దైవవాక్యం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రభువుకై లేచి నిలబడి, ఉజ్జీవంతో వెలిగే విశ్వాసులుగా చేయగల అద్భుత శక్తిని దైవ వాక్యం అందిస్తుంది". "బెరయానీయులు థెస్సలోనీకలో ఉన్న వారికంటే ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి.... ప్రతి దినము లేఖనములు పరిశోధించుచు వచ్చిరి" (అ.కా. 17:11). స్నేహితుల సావార్తిక ప్రార్థనా దళం వారికి పరిచర్యలో, "బైబిల్ పఠన బృందాలు" క్రమబద్ధంగా పనిచేసేలా చూడటం ఎంతో ప్రాముఖ్యమైన విషయం. యేసు సువార్త అందని మిషన్ పొలాల నేపథ్యంలో, స్థానిక సంఘాల పరిచర్యలో ఉజ్జీవం తీసుకురావడంలో ఈ క్రియ ఎంతో ఫలితాన్ని చూపుతూ ఉంది.

నిర్జీవ ప్రజా జీవితాల్లోకి శక్తి గల జీవాన్ని యేసు తీసుకురాగలరు అనడానికి జార్ఖండ్‌లోని సంతాల్ తెగ విశ్వాసులు మధ్య జరుగుతున్న పరిచర్యయే అత్యుత్తమ ఉదాహరణగా నిలుస్తూ ఉన్నది. సంతాల్ తెగవారు, శక్తి గల దైవ వాక్యాన్ని అర్థం చేసుకుని, తమ పొరుగున ఉన్న "తేలి" తెగ వారికి సువార్త

ప్రకటించారు. ఈ ప్రకటన ద్వారా వందలాది మంది తేలి తెగవారు క్రీస్తు మందలో చేరారు. నేటి దినం వరకూ, తేలి విశ్వాసులు క్రీస్తు సాక్షులుగా నిలబడి-యే ఉన్నారు.

కాబట్టి మనం కూడా సంతాల్ తెగ వారి పారి చర్యక జీవన విధాన వెలుగులో మనల్ని మనం పరీక్షించుకోవాలి. మనం, మనలో ఉన్న జీవాన్ని అనుభవిస్తూ, మన సమాజంలో నిర్జీవంగా బ్రతుకుతున్న వారికి యేసును పరిచయం చేయగలుగుతున్నామా? దైవ వాక్యం ద్వారా మన జీవితాలలో ఉజ్జీవం పొంది ఆత్మరక్షణా పరిచర్యలో పాల్గొంటూ సంఘంలో ఉజ్జీవం తీసుకురావడానికి ఏమైనా ప్ర-యత్నాలు చేస్తున్నామా?

## 2) ప్రభువుకు విధేయత

రెండవదిగా, సంఘాలలో ఉజ్జీవం తీసుకురావడానికి కావాల్సింది - వ్యక్తులు, పరిచర్యా సంస్థలలో 'విధే-యతయే జీవన పరమావధి' అనే జీవన విధానాన్ని తప్పక పాటించాలి. ప్రభువుకు చెందిన ప్రపంచంలో లేచి ఉజ్జీవం పొంది వెలగడానికి సంఘం తన స్తబ్ధతను వీడాలి. అందుకు విధేయత అనే స్వస్థతా సూత్రన్నే సంఘం ఆచరించాలి. విధేయతను రెండు విభిన్న కోణాల ద్వారా చూడవచ్చు. అవి

ఎ) ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితంలోని విధేయత, బి) సంఘటితంగా, సంఘ విశ్వాసుల (సంస్థాగతంగా) జీవిత విధేయత

ఈ అంశాలను మరింత లోతుగా పరిశీలిద్దాం

### ఎ) ఎ) ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితంలోని విధేయత

ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత జీవితంలో చూపించే విధేయతకు పరిమితులు, సరిహద్దులు, ముగిమ్పులు ఉండవు. అందుకు యేసుక్రీస్తు జీవితమే మనకు అత్యుత్తమ ఉదాహరణ- "ఆయన.. మర-ణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:8). అంతేకాదు, మనకు మాదిరిగా ఉండుటకై, "కుమారుడై ఉండి తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను" (హెబ్రీ 5:8). "తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహనబలులను బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా?" (1 సమూయేలు 5:22) అని బైబిల్ మనకు తీక్షణంగా బోధిస్తూ ఉంది.

మొదటి శతాబ్దంలో, పరిశుద్ధ పౌలు యొక్క అత్యున్నత నిబద్ధత, విధేయత గల జీవనశైలియే ఆయన అనేక సంఘాలను, ఆరాధన బృంద సమాజాలను స్థాపించడానికి ఎంతో ఉపయోగపడింది. విలియం కేరి యొక్క సంపూర్ణ విధేయతయే ఆయన భారతదేశంలోనికి ప్రవేశించి, సమ్మిళిత మిషనరీ పరిచర్య చేయడానికీ, పశ్చిమ బెంగాల్‌లోని సేరంపూర్ కళాశాలను స్థాపించడానికీ బాట వేసింది. అంతేకాదు దేవుని మాటకు ఆయన చూపిన విధేయత, పలు భాషలలో పరిశుద్ధ గ్రంథాన్ని అనువదించడంలో దిశానిర్దేశం చేసింది. స్నేహితుల సువార్తిక ప్రార్థనాదళ పథనిర్దేశక మిషనరీల ప్రశ్నించ వీలులేని విధేయత, నిబద్ధతలు వివిధ ప్రజా సమూహాలను దేవుని రక్షణ జ్ఞానంలోనికి తీసుకువచ్చాయి. భారతదేశ సంఘ చరిత్రలో ఈ అద్భుత పరిచర్యాంశాలు సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయి. వీటిని చెరపడం ఎట్టి పరిస్థితుల్లోనూ లేక ఎవ్వరితరమూ కాదు. దేవునికే మహిమ కలుగును గాక!

### బి) సంఘటితంగా, సంఘ విశ్వాసుల (సంస్థాగతంగా) జీవిత విధేయత

కార్పొరేట్ జీవనశైలులతో ఉన్న సంఘ విశ్వాసుల సచేతన ప్రార్థనా బృందాలు గల స్నేహితుల సౌవార్త ప్రార్థన బృందం వారి ప్రార్థన బృందాల మాదిరి, అత్యుత్తమ మాదిరిగా సూచికగా నిలుస్తాయి. శిష్యులు ఇతర విశ్వాసులతో సమ్మతిగలిగి ప్రార్థించి దాన్ని బైబిల్ నమోదు చేస్తూ ఉంది. అపోస్తుల కార్యాలు 1:14 మొదటి తరం సంఘం కలిసి ఉపవాస ప్రార్థనలు

కలిగివుండేది. అపోస్తుల కార్యాలు 2:42 కలిసి ఉండటం లేక ఐక్యత కలిగి ఉండటం విధేయతకు చిహ్నంగా ఉంటున్నది. "యెహోవా చెప్పిన మాటలు ప్రకారము చేసేద్దామని ఏక శబ్దంతో ఇశ్రాయేలీయులు ఉత్తరమిచ్చారు (నిర్గమ 20:43). ఇక్కడ "చేసెదము" అన్నమాట నాయకుని పట్ల సమాజమంతటికీ ఉన్న విధేయతను సూచిస్తూ ఉంది. ఇది పాత నిబంధనలో నమోదు చేయబడిన ఉదాహరణ.

ఇప్పుడు, 1959 డిసెంబరు 26, 30 ల్లోని భారతీయ సంఘ చరిత్రను గమనిద్దాం. కొంతమంది విశ్వాసులు ప్రార్థనకై కూడి, ప్రభువైన యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞ నెరవేర్చడం కొరకు తమ జీవితాలను సమర్పించుకున్నారు. ఆరోజునే స్నేహితుల సువార్త ప్రార్థన దళానికి బీజం పడింది. ఇప్పుడు అది దక్షిణాసియాలోనే అతిపెద్ద మిషన్ సంస్థగా అవతరించింది.

సంస్థలోని భాగస్వాములైన విశ్వాసులందరి ఐక్యత భారతదేశంలోని అసంఖ్యాక ప్రజా సమూహాలకు సువార్త ప్రకటించడానికి తలుపులను బార్లా తెరిచింది. దేవుని గొప్ప ఆజ్ఞ పట్ల, ఈ దళ ప్రార్థనా బృంద నాయకులకు గల విధేయత, ఆత్మరక్షణ పట్ల ఉన్న అంకితభావం, మిషను- పరిచర్య పట్ల, మిషనరీల పట్ల ఉన్న దాతృత్వం ఎంతైనా నేర్చుకొనదగినది.

ఇక ఇప్పుడు, సువార్త అందని భారతీయులకు సువార్త అందించేందుకు గత కాలంలో దర్శనాన్ని నెరవేర్చక నిద్రపోతున్న సంఘాలను తలుపు తట్టి లేపవలసిన అగత్యం ప్రార్థన బృందా నాయకులకు ఏర్పడింది. సువార్త చేరిన ప్రజలకు సువార్త అందించాలనే ప్రభువు హృదయ స్పందనను జీవిత అభిలాషగా చేసుకుని, అందుకై కృషి చేసేటందుకై ప్రార్థనా బృంద నాయకులు "లేచి, వెలుగొందాలి". తమ తమ రాష్ట్రాల, జిల్లాల, ప్రాంతాల, ప్రదేశాలలో ఉన్న స్థానిక సంఘాలకు ఈ ప్రత్యేకమైన దర్శనాన్ని మన ప్రార్థనా బృందాలు అందించాలి. "బలహీన చేతులు బలమొందును గాక, దుర్బల కాళ్లు బలపరచబడును గాక" అనే మన దర్శన గీతాలను పాడుకుంటూ లక్ష్యం వైపు మనం కదులదాం. క్రీస్తు సువార్త చేరని అనేకమందిని చేరాలనే లక్ష్యం వైపుకు ఈ పదాలు మనలను తీసుకు వెళ్లను గాక. సంఘ సమాజాలలో సరికొత్త ఉజ్జీవాన్ని తీసుకువచ్చేందుకు, మన సంఘాలు/ ప్రార్థనా బృందాలు ఈ అత్యున్నత అనుభవపూర్వక మార్పులను పొందును గాక!

అవును, భారతదేశ మారుమూల ప్రాంతాలకు సువార్తను అందించేందుకై సంఘాలు, ప్రార్థనా బృందాలు ఈ త్రోసివేయుజాలని, సత్యార్థమైన ఉజ్జీవాన్ని తప్పక పొందాలి. ఎడతెగని ప్రార్థనా జీవితాలు- సంఘానికి సంపూర్ణ, పరిపూర్ణ జీవాన్ని తీసుకొస్తాయి. ఈ ప్రార్థనా బృందాలు, బైబిల్ పఠన బృందాలు క్రియాశీలక సత్యాన్వేషక బృందాలై సంఘ ఎదుగుదలలో కనిపించని వేర్లవుతాయి. జీవముగల దేవుని తో వ్యక్తిగత సంబంధబాంధవ్యాలు తప్పక నూతనీకరించబడాలి. నూతనోత్సాహం/ ఉజ్జీవం పొందిన విశ్వాసులు, ప్రార్థనా బృందాల వారు దైవ రాజ్యం వెలుపల గుడారాలు వేసుకుని జీవిస్తున్న వ్యక్తులను ప్రభు సన్నిధిలోనికి ఆహ్వానించగలుగుతారు. మన మన ప్రార్థనా బృందాల వారు సంఘ ప్రార్థన సమూహాలతో కలిసి సహవాసం చేస్తూ దేశమంతటిలో సువార్త సునాద శృంగాలను ఊదుతూ అనేక నూతన ఆరాధనా బృందాలను స్థాపించగలగాలి. ప్రతి పల్లెలోనూ పట్టణంలోనూ ఆత్మీయ వెలిగింపు, ఉజ్జీవం రావాలనే ఉద్దేశ్యంతో- "ప్రతి ఇంటి నుండి ఒకరు" అని మనం తీసుకున్న సవాల్‌ను మన మనస్సు, బుద్ధిలతో తప్పక ఆచరిద్దాం. "దేవుని ఉన్నత లక్ష్యాల ఛేదన" కై మనమందరము చేయి చేయి కలుపుదాం. దేవుని ఉన్నత లక్ష్యమైన సువార్తికరణలో మనమందరం భాగస్వాములమవుదాం. ప్రభువైన యేసుక్రీస్తే అందరికీ ప్రభువు అని, మన దేశమంతా తెలుసుకునేందుకై బాధ్యతను తీసుకుందాం. ఆమెన్. హల్లెలూయ.

– రెవ. కె ప్రభాకర సారధి, ఎఫ్ఎంపిబి

# ఎఫ్ఎంపిబి, సంఘ బాహుబవ్వు



స్నేహితుల సువార్తిక ప్రార్థన దళం అనేది ఒక సంఘమో లేక ఒక సంస్థో కాదు. అది సంఘంతో కలిసి పనిచేసే మిషను ఉద్యమం. అది ఎప్పటికీ సంఘం అవ్వదు. శాఖాంతరత – శాఖారహితత్వత దీని స్వభావాలు. ఏ శాఖకు చెందిన విశ్వాసులతో అయినా కలిసి పనిచేస్తుంది. సంఘాలు, క్రైస్తవ విశ్వాసులు లేని ప్రదేశాలలో కొత్తగా సంఘాలను నాటి, వాటిని దగ్గరలోని సంఘాలకు అనుబంధింపజేస్తుంది. నిజానికి ఎఫ్ఎంపిబి సంఘ ఉజ్జీవం కోసం పనిచేసే సంఘ బాహువులా పనిచేస్తుంది. మన కాలంలోనే దైవ పిలుపుకు నిబద్ధతాపూర్వక విధేయతను చూపాలని, మిషనరీ దర్శనాన్ని ఆయా సంఘాలతో పంచుకుంటుంది. ఇది ఆయా సంఘాలలో ప్రార్థనా-సహాయ సహకారాలను ప్రోత్సహిస్తూ, భారతీయ వనరులను పెంపు చేస్తూ, సమాజంలోని విశ్వాసులందరూ సంఘానికి, మిషన్‌కు సేవ చేసేలా ప్రోత్సహిస్తుంది. యవ్వనస్థులు దైవ పిలుపుకు నిబద్ధత చూపాలని, తద్వారా సంఘానికి సహాయకరమైన సేవ చేయాలని ఎఫ్ఎంపిబి కోరుకుంటుంది. ఆ ప్రక్రియలో ఆ యవ్వనస్థులను క్రీస్తు శిష్యులుగా తయారుచేసి,సువార్త వినని వారికి సువార్త అందించగలిగేలా శిక్షణ ఇస్తుంది.

సంఘాన్ని ఉజ్జీవింపచేయడం, సువార్త అందని వారిని చేరుకోవడం. ఇవే ఎఫ్ ఎంపిబి యొక్క రెండు ముఖ్య ఉద్దేశ్యాలు. నిజానికి ఎఫ్ఎంపిబి- సంఘానికి మిషనును, సంఘ మిషనులను నిర్వర్తిస్తోంది. స్థానిక సంఘాలకు సేవ చేయాలనే లోతైన నిబద్ధతను ఎఫ్ఎంపిబి కలిగి ఉన్నది. తన ప్రాథమిక పిలుపు నెరవేర్పు కై, ఎఫ్ఎంపిబి సంఘాలతో అనేక భాగస్వామ్యులను స్థాపించుకున్నది. తద్వారా అనేక సంఘాల చారిత్రకాభివృద్ధిలో, వాటి పిలుపు విషయంలో తనదైన వాటా కలిగి ఉన్నది. అవి-

### ప్రార్థనా ఉద్యమం:

ప్రార్థనా బృందమే ఎఫ్ఎంపిబి వారి ప్రాథమిక విభాగం, ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపే చోదక శక్తి. నిజం చెప్పాలంటే, ఈ ఉద్యమం ప్రార్థనలో నుండే పుట్టింది. 1950 మొదటి నాళ్ళలో, దేవునిచే ఎన్నుకోబడిన కొంతమంది యవనస్థులను ప్రార్థన ఒకచోటికి చేర్చింది. వారు దేవుని చిత్తాన్ని లోకంలో నెరవేర్చడం కోసం, తమ జీవితాలను సంపూర్ణ నిబద్ధతతో సమర్పించుకుని, క్రీస్తును వెంబడించాలని నిర్ణయించుకున్నారు. వారు నశించిపోతున్న ఈ ప్రపంచం కోసం, దేశాల కోసం రోజు వెంబడి రోజు ప్రార్థిస్తూ, పరిచర్య చేశారు. దేవుడు, నశించిపోతున్న ఆత్మల పట్ల వారి హృదయాలలో భారాన్ని నిలిపారు. దానితో వారు ఒకే విధమైన దర్శనంతో కలసి వచ్చి ప్రార్థించారు. తత్ఫలితంగా 1959లో స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం పుట్టింది.

### ప్రార్థనా బృంద నాయకులు

స్నేహితుల సువార్తిక ప్రార్థన దళం దైవ ప్రజలను ప్రార్థనకై కూర్చి ప్రార్థించుటకై ప్రోత్సహిస్తుంది. ప్రార్థనా బృంద సభ్యులుగా లేక నాయకుడిగా ఉండదలచిన వారి నిమిత్తం ఎఫ్ఎంపిబి పూర్వ నాయకులు కొన్ని సూచనల ను చేశారు:

ఆ సభ్యుడు లేక నాయకునికి నూతన జన్మ అనుభవం ఖచ్చితంగా ఉండాలి.

నశించిపోతున్న ఆత్మలను చేరాలి, అనే భారాన్ని వారు కలిగి ఉండాలి.

- వారు ప్రార్థనకు అత్యధిక ప్రాధాన్యాన్ని ఇస్తూ- వ్యక్తిగత, సామాజిక ప్రార్థనలకు సమయాన్ని కేటాయించాలి.
- వారు, దేవుని మిషనుకై తమ ప్రాణ, ఆత్మ, దేహాలను సమర్పించుకోవాలి.

ఎఫ్ఎంపిబి- ఆ విధమైన ప్రార్థనా కూడికలు, ప్రార్థనా వీరులు, నాయకుల చేర్పు కొరకు గట్టి కృషి చేస్తుంది. ప్రార్థనా బృందాలను ఉత్తేజితం చేసే చోదక శక్తికై, 1960లో అరైకోవల్ అనే మాసపత్రిక ను స్థాపించింది. ఆనాటి నాయకులు తగిన ప్రార్థన వీరులను ప్రార్థన బృంద నాయకుడిగా ఎంపిక చేశారు. ప్రతివారం, ప్రత్యేకమైన సమయంలో, ప్రత్యేకమైన ప్రదేశంలో వారు చేరి ప్రార్థించేవారు. వారు ఆ సమయాన్ని ఆరాధన, కీర్తనలు, దైవ వాక్యం, ప్రార్థనలో గడిపేవారు. వారు మాట మంతీతో సమయాన్ని వృధా చేయక, సమయమంతటినీ ప్రార్థనలోనే గడిపేవారు.

## ప్రార్థనా బృంద నాయకుని జీవితం, గుణ లక్షణాలు

- వారు మాదిరికరమైన జీవితాన్ని కలిగి ఉండాలి (మత్తయి 5:16)
- ఆమె/అతడు క్రమశిక్షణ కలిగిన ప్రార్థనా యోధులై ఉండాలి
- ఆమె /అతడు తమ తమ కుటుంబాలలో, ఇతరులకూ మాదిరికరమైన జీవితాన్ని జీవిస్తూ ఉండాలి (1 తిమోతి 3:2-5)
- దేవునికి సంబంధించిన- ధన, వస్తు, ఆర్థిక వ్యవహారాలలో నిజాయితీని, నిష్కాపట్యాన్ని కలిగి ఉండాలి.
- సంఘం బయట ఉన్న వారి నుండి కూడా మంచి పేరు, సాక్ష్యం పొందినవాడై ఉండాలి (1 తిమోతి 3:7).
- అతడు/ఆమె దేవునికి మనుషులకు జాబుదారీగా ఉంటూ, అందర్నీ ఐక్యపరచగలిగే మనస్సు గలవాడై ఉండాలి.
- ప్రార్థనా బృంద నాయకుడు, ఇతర విశ్వాసులందరికీ ఎఫ్ఎంపిబిని పరిచయం చేయాలి.
- ప్రతివారం, మిషనరీ ప్రార్థనా కూడిక నిర్వహించాలి.
- కొత్త సభ్యులు, పోషకులు, దాతలకై వెతుకుతూ ఉండాలి.
- మాసపత్రిక, కూడికలను, సదస్సులను, యవ్వనస్థుల, పిల్లల, స్త్రీల కూడికలను నిర్వహిస్తూ ఉండాలి.
- స్వీకరించిన/ సమీకరించిన ధన-ఇతర సహాయమంతటినీ తగిన సమయానికి ఎఫ్ఎంపిబి కేంద్ర కార్యాలయానికి పంపించాలి.
- స్థానిక సంఘాలు, ఇతర శాఖలకు చెందిన విశ్వాసులందరితో మంచి సంబంధబాంధవ్యాలు కలిగి ఉండడం ఎంతో ముఖ్యం. వారికి అవసరమైన ప్రతివిధమైన సహాయాన్ని అందించాలి.
- స్థానిక సంఘాల- ఉజ్జీవం, నూతనీకరణల కొరకు ప్రార్థిస్తూ, ప్రణాళికరిస్తూ- అందుకై కృషి చేయాలి.
- పాస్టర్లను, సంఘ నాయకులను కలుస్తూ ఎఫ్ఎంపిబి పరిచర్య గురించి వారికి తెలియజేయాలి.
- పాస్టర్లతో మంచి సంబంధబాంధవ్యాలను కలిగి ఉండి, వాటిని వృద్ధి చేసుకుంటూ, వారిని మన మిషను ఫీల్డుల సందర్శనకై ఆహ్వానిస్తూ ఉండాలి.
- సంఘానికి సంబంధించిన సువార్తీకరణ, ఇతర పరిచర్యా కార్యక్రమాలలో పాల్గొంటూ ఉండాలి.
- స్థానిక సంఘాలకు సాధ్యమైనంతమేర సహాయకరంగా ఉండాలి. వారి అంతర్గత రాజకీయాల్లో పాల్గొనక, తటస్థ వైఖరి పాటించాలి. ప్రార్థనా బృంద నాయకునికి అనేకమైన మిషనరీ బాధ్యతలు ఉంటాయి కాబట్టి, స్థానిక సంఘ కమిటీలకు సంబంధించిన బాధ్యతలను చేపట్టకుండా ఉంటే మంచిది.
- స్థానిక సంఘాలకు సంబంధించిన కార్యక్రమాలు/ ఉత్సవాలలో మన మిషనును పరిచయం చేస్తూ, మన పరిచర్యకు సంబంధించిన ప్రచురణలను ఇతర ప్రచార సామగ్రినికి సంబంధించిన స్టాల్‌ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాలి.

- సంఘాలలో ఉజ్జీవం తీసుకురావడం కొరకు- ప్రార్థనలను, మిషనులకై సంబంధించిన సవాళ్లను తెలియజేసే కూడికలను, వీడియో ప్రశ్నలను, నూతన విశ్వాసుల మరియు మిషనరీల సాక్ష్యాలను పంచుకునే వేదికలను ఏర్పాటు చేయాలి.
- మిషను సంబంధిత సవాళ్లకు చెందిన కూడికలు, సదస్సులకు యవ్వనస్థుల హాజరును ప్రోత్సహించాలి.
- మిషన్ ఫీల్డుల సందర్శనకై యవనస్థులను ప్రోత్సహించాలి.
- మిషనరీల జీవిత చరిత్రలను చదివేందుకు తోటి విశ్వాసులను ప్రోత్సహించాలి.
- మిషనుపై ఆసక్తి కలిగిన వ్యక్తులను ప్రత్యేకమైన ప్రదేశాలలో చేర్చి, వారి కొరకు మిషనరీ సేవా ప్రోత్సాహక అంశాలను అందించాలి.

ఆవిధంగా, దేవుని గొప్ప ఆజ్ఞ నెరవేర్పులో ప్రార్థనా బృంద నాయకుని పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనది. ప్రభు సువార్త అందని వారి కొరకై అతను- స్థానిక సంఘాలతోను తోటి విశ్వాసులతోను చేతులు కలిపి ఉండాలి. అప్పుడు మాత్రమే సువార్తతో మార్పు చెందిన సమాజం దేవుని మహిమపరచగలుగుతుంది.

### ఎఫ్ఎంపిబి మరియు సంఘం

మిషనరీ పరిచర్య జరగడానికి సంఘ ఎదుగుదల ముఖ్యమైన సాధనంగా పని చేస్తుందని ఎఫ్ఎంపిబి గట్టిగా నమ్ముతుంది. సంఘాల పునాదులు దృఢపరచగలిగినప్పుడే, సువార్త అందని వారికై మిషనరీ పునాదులు గట్టిపడతాయి. సంఘాల ఎదుగుదలను తన ప్రాథమిక చింత (బాధ్యత) గా భావించే ఎఫ్ఎంపిబి మతశాఖలతో నిమిత్తం లేకుండా, అన్ని సంఘాలతో బంధాలు ఏర్పరచుకుంటుంది. ప్రతి సంఘాంతో స్నేహ సౌభ్రాతృత్వాలను బలపరచడం కోసం, అవసరమైన ప్రతి చర్యనూ తీసుకుంటుంది. అనేక డయోసెస్‌ల నుండి అధికారిక గుర్తింపు పొందింది. తాను వృద్ధి చేసిన చిరు సంఘాలను స్వప్రయోజనరహితంగా దగ్గర్లోని డయోసెస్‌లలో విలీనం చేయడం వలన, అనేకమంది సంఘ నాయకులు, పరిచర్యలు ఎఫ్ఎంపిబికి హృదయపూర్వకంగా తమ సహాయ సహకారాలను అందజేస్తారు. ఎఫ్ఎంపిబి పరిచర్యను గుర్తిస్తూ, ఉత్తర భారత దేశ సంఘాల నాయకులు ఎఫ్ఎంపిబి మిషనరీలను నియోగిస్తూ ఉంటారు.

భారతదేశంలో ఇప్పటికీ కేవలం 5 శాతం క్రైస్తవ సంఘాలు మాత్రమే సమ్మిళిత పరిచర్యలు చేస్తూ ఉన్నాయి. కాబట్టి, నేటికీ సమిళికత మిషనరీ పరిచర్య యొక్క అత్యావశ్యకత భారతదేశానికి ఎంతైనా ఉన్నది. అందువలన సంఘము, మిషనరీలు తమ తమ పునాదులను బలపరచడం కోసం ఒకదానికొకటి సహాయం చేసుకుంటూ ఉండాలి. అదే సమయంలో మనదేశంలో సువార్త అందని వారికై ఎంతో సమయాన్ని, ఆలోచనలను, క్రియలను వెచ్చించాలి.

– రెవ. డా॥ ఇ. రాజన్, ఎఫ్ఎంపిబి

## తిరిగి వచ్చిన స్వరం!

మహారాష్ట్రలోని సుర్గాణ మిషన్ ఫీల్డ్‌కు చెందిన పతర్డి గ్రామంలో చంద్రభాయ్ అనే వ్యక్తి నివసిస్తూ ఉన్నాడు. అతను గత నాలుగు నెలలుగా ఏమాత్రం మాట్లాడలేకపోతూ ఉండేవాడు. అతడిని మాట్లాడించడానికి చేసిన ఏ ప్రయత్నాలూ ఫలించలేదు. ఒకరోజు, మన స్థానిక సువార్తికుడు అతడిని కలిసి, అతని కొరకు ప్రార్థించాడు. ఆ రోజు నుండి అతను యేసుక్రీస్తును నమ్ముతూ, తన అస్వస్థత గురించి ప్రార్థించడం మొదలుపెట్టాడు. ఒకరోజు దేవుడు అతని స్వరాన్ని తెరిచారు. ఇప్పుడు అతడు ఆ ప్రాంతంలోని వారందరికీ క్రీస్తు సాక్షిగా నిలుస్తున్నాడు. దేవునికి స్తోత్రం.

# పథ నిర్దేశకులు

## సుందరమైన సువార్తికుడు పాదిలు



రినైయస్

19వ శతాబ్దపు మొదటి కాలంలో, భారతదేశంలోని తరంగంబాడి డానిష్ మిషను వారి డాక్టర్ జాన్ పాఠశాల యందు పనిచేయడానికి తగిన మిషనరీలుకై చర్చి మిషన్ సొసైటీ వారు వెతుకుతూ ఉన్నారు. అందుకు ముందుకు వచ్చిన యువకులలో రినైయస్, ష్నార్ అనే యువకులు కూడా ఉన్నారు. ఎంపికైన తర్వాత వారికి మిషన్ మెళకువల పై 18 నెలల పాటు శిక్షణా పునరుశ్చరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 1913లో, బ్రిటీష్ పార్లమెంటు నందు మిషనరీలు స్వతంత్రంగా భారతదేశంలో ప్రవేశించవచ్చు అనే కొత్త చట్టం అమలులోకి వచ్చింది. ఆ తర్వాత రినైయస్, ష్నార్ ట్రైనర్‌లు, 1814 ఫిబ్రవరి నందు భారతదేశ ప్రయాణానికై ఓడ ఎక్కారు. భారతదేశంలో ఓడ దిగి రెండు వారాల పాటు మద్రాసులోని బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారి చాప్లిన్‌లో బస చేయడం జరిగింది. ఆ తరువాత తమిళ భాష నేర్చుకునేందుకు ట్రాంక్వబార్ వెళ్లారు.

5 నెలల భాషా శిక్షణ అనంతరం, రినైయస్‌ను డానిష్ మిషన్ ఉన్న తరంగంబాడిలో సహాయం చేయడానికి బదులుగా మద్రాసుకు పిలిపించారు. మద్రాసులోని బ్లాక్ టౌన్‌లో పరిచర్య చేయడానికి మద్రాస్ గవర్నర్ గారు అనుమతించారు. అక్కడ వారు ఒక ఇంటిని అద్దెకు తీసుకొని ఒక పాఠశాలను ప్రారంభించారు. మద్రాసులో అనేక పాఠశాలను ప్రారంభించిన తరువాత, వారు తమ మిషన్ పరిచర్యను పలమనేరు, వందవాసీలకు విస్తరింపచేశారు.

1816 నాటి కాలంలో, పలయంకొట్టై ఇంగ్లీష్ గ్యారిసన్‌కు రెవ. జేమ్స్ హౌ గారు ఛాప్లిన్‌గా వ్యవహరిస్తూ ఉండేవారు. ఆయన గ్రామ పరిచర్య యందు ఆసక్తి గలవాడై ఒక మిషనరీని పంపమని సిఎంఎస్ కు ఉత్తరం రాయటం జరిగింది. దానితో సిఎంఎస్ వారు హౌ గారికి సహాయకరంగా ఉండమని రినైయస్‌కు సూచించారు. దానితో రినైయస్ 1820 జూలై 7న తిరునల్వేలిని చేరుకున్నారు. 1922 మార్చి 10న పాలయంకొట్టైలోని సిఎంఎస్ సంఘం ఉనికిలోనికి వచ్చింది. ఆ చర్చి పక్కనే ఉన్న పాలయంకొట్టై, ప్రేపరాండి ఇనిస్టిట్యూట్‌ను కూడా అతనే ప్రారంభించాడు. పాలయంకొట్టై నుండి పరిచర్య చేస్తూ, ప్రస్తుత తూత్తుకుడి జిల్లాలోని భాగమైన పలు గ్రామాలలోనూ, రామనాథపురం జిల్లాలోని అనేక గ్రామాల్లోనూ పలు సంఘాలను నాటారు. అటువంటి గ్రామాలలో కుతిరై మొళి తేరి ఇసుక తెన్నులలోని ఒయాసిస్సు గ్రామం సోలైకుడి ఇరుప్పు ఒకటి. రినైయస్, సోలైకుడి ఇరుప్పు గ్రామాన్ని దర్శించినప్పుడు వేలుముత్తు నాడార్ అనే వ్యక్తి అక్కడి ముకందర్‌గా వ్యవహరిస్తున్నారు. రినైయస్ అతన్ని క్రీస్తు చెంతకు నడిపించారు. మెయ్ జ్ఞానపురం పరిధిలోనే మొట్టమొదటి ప్రొటెస్టెంటు క్రైస్తవుడు వేద ముత్తు.

18 వ శతాబ్దంలో, మారుమనస్సు పొందిన వారి పట్ల జరిగిన శ్రమలు, హింసలకు క్రైస్తవ మిషనరీలు సాక్షులు అయ్యారు. మొదటి తరానికి చెందిన అనేకమంది క్రైస్తవ కుటుంబాలకు సమాజ బహిష్కరణ జరిగింది. అటువంటి వారికి రక్షణ కల్పించడానికై సి.ఎఫ్. ష్వార్ట్ గారి శిష్యుడైన సుందరానందం డేవిడ్ గారు క్రైస్తవ గ్రామాలను నెలకొల్పుతూ, వాటికి మొట్టమొదటి గ్రామం అనే అర్థం ధ్వనించే విధంగా - ముదలూర్, అని నామకరణం చేశారు. సత్తాన్కుళం దగ్గరలోని ఈ గ్రామం స్థానిక క్రైస్తవులకు ఆశ్రయపురాలుగా పని చేసేవి. ముదలూర్ ప్రేరణతో రినైయస్ గారు సైతం నేడువిలైవ్ ( తరువాత మెయ్ జ్ఞానపురంగా రూపాంతరం చెందింది) (1825) ఇడాన్కులం

( 1827) ఆశీర్వాద పురం (1828), నల్లూర్ (1832), సురందాయ్ (1833) అనే గ్రామాలను నిర్మించారు. ప్రష్యాకు చెందిన దాత కౌంట్ ఆఫ్ షోక్లోడిన్ ఇచ్చిన దాతృత్వంతో పులియా కురిచి గ్రామ క్రైస్తవుల కొరకు స్థలాన్ని కొని ఒక గ్రామాన్ని నిర్మించడం జరిగింది. ఆ ఊరుకు దాత పేరు మీద దోహ్నవూర్ అని నామకరణం చేశారు. తరువాతి కాలంలో దోహ్నవూర్ గ్రామం వ్యభిచారం నుండి రక్షించబడిన అనేకమంది స్త్రీలకు, ఆశ్రయం ఇచ్చే ఆశ్రయపురంగా తయారైంది. 15 సంవత్సరాల పాటు తిరునెల్వేలిలో పరిచర్య చేసిన రినైయస్, 371 సంఘాలను స్థాపించారు. తన ప్రియమైన నా పిల్లల ఆత్మీయ వ్యవహారాల భారంతో విశేష పరిచర్య చేసి ఆరోగ్యం క్రమక్రమంగా దిగజారసాగింది. ప్రతి ఒక్కరూ తాము అర్థం చేసుకునే భాషలో బైబిల్ కలిగి ఉండాలని ఆయన ఎంతగానో కోరుకునేవారు. 1838 జూన్ 5 న ఆయన పలాయంకొట్టై ప్రజలకు తన సంతకంతో పత్రాలను తయారు చేశారు. మద్రాస్ ఆక్సిలరీ బైబిల్ సొసైటీ వారికి చందాలు కట్టమనికోరుతూ రాసినవే ఆ పత్రాలు. అదే రోజు సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు, రినైయస్ మృతి చెందారు.

48 సంవత్సరాల ప్రాయంలోనే ఆయన మరణించినప్పటికీ, ఆయన చేసిన సేవ ఎంతో గొప్పది, ఎన్నటెన్నటికీ స్మరణీయం. ఆయన పార్థివ దేహాన్ని పలయంకొట్టైలోని అడైకలాపురంలో సమాధి చేయడం జరిగింది.

1833 సెప్టెంబర్‌లో రినైయస్‌తో వారం రోజులపాటు గడిపిన ఆయన సమకాలీనుడైన యూదు మిషనరీ డాక్టర్ ఉల్ఫ్ గారు – అపోస్తలుడైన పౌలు తరవాత వచ్చిన అంతటి గొప్ప మిషనరీ రినైయస్ అని కొనియాడారు. 1978లో ఆంగ్లిక సమాజం వారు, తిరునల్వేలి డయోసెస్ ద్విశతాబ్ది ఉత్సవాలలో రినైయస్ గారి పరిచర్యను ఎంతగానో కొనియాడారు. ఆంగ్లిక బిషప్ గారైన స్టీఫెన్ నెయిల్ గారు, ఇతర బిషప్పులు, ప్రెస్బిటర్లు రెవరెండ్ రినైయస్ గారి సమాధి ముందు నిలబడి, ఆయన మార్గాలు అనుసరిస్తామని ప్రతిన బూనారు. అవును, సువార్త పరిచర్య చేసిన వారి పాదములు ఎంతో సుందరములు కదా!

**– సహో. డేవిడ్ బెన్ని**

# ఓ మిషనరీ జీవితం



## సహోదరి పుష్పలత
(1958 - 2012)

సహోదరి పుష్పలత గారు 19058 మే 22న నాగర్‌కోయిల్ వాస్తవ్యులైన శ్రీ.సెసిల్– శ్రీమతి. రత్తినమ్ అనే క్రైస్తవ దంపతులకు మూడవ బిడ్డగా జన్మించారు. ఆ కుటుంబం ఆర్థిక సంపన్నులు కానప్పటికీ, క్రైస్తవ గుణసంపన్నులు, దైవభీతి పరిచర్యాపరులు.

పుష్పలత గారు చిన్ననాటి నుండే మంచి క్రైస్తవురాలిగా జీవిస్తూ, ప్రతి ఆదివారం ఆరాధనకు క్రమం తప్పకుండా హాజరయ్యేవారు. పెరిగి పెద్దదైయిన తర్వాత, ఆమె సండేస్కూలు, ఇతర పరిచర్యలలో పాల్గొంటూ ఉండేవారు. ఆమె బైబిల్‌ని ఎంతో ప్రేమిస్తూ, దానిని నిరంతరం ధ్యానిస్తూ ఉండేవారు. పదహారేళ్ల వయసులోనే ఆమె యేసును సొంత రక్షకునిగా అంగీకరించారు. ఎఫ్ఎంపిబిలో చేరిన తర్వాత, ఆమె ఆటవిక ప్రజా సమూహాల మధ్య పరిచర్య చేశారు.

### పరిచర్యకై పిలుపు

1976లో నాగర్‌కోయిల్‌లో నిర్వహించిన మిషన్ సదస్సులో పాల్గొన్న ఆమె, సమ్మిళిత సంస్కృతుల మధ్య క్రీస్తు సువార్త అందని వారికై పరిచర్య గురించిన సందేశాన్ని విన్నారు. ఆ సదస్సులోనే ఆమె పరిచర్యకైన దేవుని పిలుపు అందుకొని, తన సంపూర్ణ జీవితాన్ని దేవునికి సమర్పించుకున్నారు. తాను ఒక మహిళ అయినప్పటికీ ఆమె దేవుని పిలుపు నుండి వెనక్కు తగ్గలేదు.

1983లో, తమిళనాడులోని డానిష్ పేట నందు ఉన్న బెతేల్ నందు నిర్వహించబడిన తమిళనాడు వార్షిక సమావేశానికి హాజరయ్యే అవకాశం ఆమెకు కలిగింది.అక్కడ ఉత్తర భారతదేశ మిషనరీల అనుభవాలను విని ఎంతో ప్రేరణ పొందిన ఆమె తన సంపూర్ణ జీవిత పరిచర్య నిర్ణయాన్ని మరింతగా హత్తుకున్నారు. ఎఫ్‌ఎంపిబి మిషనరీ పరిచర్యకై దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన ఆమెను 1985లో అలహాబాద్‌లోని కల్వరి బైబిల్ స్కూల్‌కు ఒక సంవత్సరం శిక్షణకై పంపడం జరిగింది. శిక్షణానంతరం, గుజరాత్‌లోని కుక్న, వసావ తెగల వారి మధ్య సమ్మిళిత మిషనరీ పరిచర్యకై నియమితులయ్యారు.

### సమ్మిళిత సాంస్కృతిక పరిచర్య

గుజరాత్‌లోని కుక్న వసావ, చౌదరి తెగల మధ్య దేవుడు అప్పటికే పని చేస్తూ ఉన్నారు. వందలాది మంది క్రీస్తును అంగీకరించి ఆరాధనలకు హాజరవుతూ ఉన్నారు. సహోదరి పుష్పలత గారు స్త్రీలు, పిల్లల పరిచర్యలో ఎంతో క్రియాశీలక పాత్ర పోషించారు. ఆమె గుజరాత్‌లో 20 సంవత్సరాల పాటు పరిచర్య చేసి -స్త్రీలు, బాలికలు, పిల్లలను దేవునికి మరింత దగ్గరగా నడిపించారు. వారందరూ దైవవాక్యం క్రైస్తవ విశ్వాసంలో పరిపక్వత చెందేందుకు ఎంతో కృషి చేశారు.

### మొబిలైజేషన్ పరిచర్య

2007లో పుష్పలత గారికి గుజరాత్‌లోని క్రైస్తవులకు మన పరిచర్యను పరిచయం చేసే బాధ్యత ఇవ్వడం జరిగింది. ఈ సవాలును స్వీకరించిన ఆమె, మన పరిచర్య గురించి క్రైస్తవులు ప్రార్థించుట, మిషనరీల కొరకు వెళ్లడం- ఇవ్వడం అనే క్రియాశీలక ప్రేరణను ఇవ్వడంలో తన సత్తా చాటారు. ఆమె అనేకానేక ప్రార్థనా బృందాలను ఏర్పాటుచేసి, అనేకమంది ప్రార్థనా నాయకులను తయారు చేశారు.

### చివరి రోజులు

2010లో ఆమె శారీరకంగా ఎంతో బలహీనురాలై అనారోగ్యం పాలయ్యారు. డాక్టర్ల పరీక్షలలో ఆమెకు క్యాన్సర్ అని తేలింది. ఎఫ్‌ఎంపిబి కుటుంబాన్ని ఆ వార్త దిగ్భ్రాంతికి గురి చేసింది. అవివాహితురాలిగా ఉంటూ, క్రీస్తు కొరకు తన సర్వస్వాన్ని అర్పించిన పుష్పలత గారు, క్రీస్తు పరిచర్యలో తన జీవితాన్ని ఫలభరితం చేశారు. క్యాన్సర్ చికిత్స నిమిత్తం ఆమెను నెల్లూరులోని సిఎంసికి తీసుకురావడం జరిగింది. 18 నెలల చికిత్సకు ఆమె మెల్లగా స్పందించడం మొదలైంది. ఆ తర్వాత, విశ్రాంతి నిమిత్తం ఆమె తన సొంత ఊరికి వెళ్లారు. 2011లో మొబిలైజేషన్ పరిచర్యకు సహాయకురాలిగా ఉండటానికి ఆమె నాగర్‌కోయిల్ వచ్చారు. ఒక సంవత్సరం తరువాత ఆమెకు క్యాన్సర్ మళ్లీ తిరగబెట్టడంతో, ఆమె ఎంతో బలహీనురాలయ్యారు. చికిత్స నిమిత్తం హాస్పిటల్‌లో చేరి, చికిత్స తీసుకుంటూ 2012 జనవరి 4 న ప్రభువు పిలుపు అందుకున్నారు. సహోదరి పుష్పలత గారు తన జీవితమంతటినీ ప్రభువుకై సమర్పించి, దైవ మహిమ కొరకు తాను చేయగలిగినదంతా చేశారు. దేవుడు తన కుటుంబాన్ని దీవించి ఆశీర్వదించునట్లు ప్రార్థించండి.

**– రెవ. డాక్టర్ ఇ. రాజన్**




# FMPB introduces OFFERING COLLECTION MANAGEMENT APP!

We are thankful to God for each of you, our prayer group members and leaders who support the ministry through your prayers and generous giving.

Under the present system of receiving and acknowledging your donations and contributions, the details sent by you through your remittance forms or emails are manually entered into our computer systems by our Finance Department and receipts are generated. This gives rise to errors owing to various reasons like the presence of multiple people in our database with the same name and sometimes even the same initials or surnames. Apart from this, it consumes a lot of time to manually enter receipt details for each and every donation.

To avoid this, we have come up with **a Mobile Phone App** with provision for registering regular contributors under each Prayer Group (PG). As soon as the representative or the leader from a Prayer Group collects the contribution from a registered member under him and enters the amount collected in the form of cash or cheque in this App, an SMS acknowledging the transaction will immediately be sent to the donor's phone. This information can be viewed by our Finance Department also. Once the leader remits the money to FMPB by cash or cheque or through bank transfer and enters the detail in the App he/she will receive an SMS acknowledging this transaction. After bank reconciliation, receipts for every individual donor will be generated by the APP without the need for manually entering the donor details.

This will eliminate human error and reduce manpower in our Receipts Section and also save the leader's time in filling the Remittance Form. This will soon be the primary mode of monthly donation collection and remittance and so all leaders are requested to adhere to this. Our IT department through the concerned Promotion Secretaries will help you in registering the names of your Prayer Group members in the new system.

# PLENTIFUL HARVEST

## 50 years of FMPB history in nutshell




- A good hand book, highlighting the mile stones events of God's faithfulness in the History of Missions in India through FMPB in the 21st century.
- It's about the origin of FMPB, its founding leaders and members, Church growth in India and so on.
- It's a rare compilation consisting of 160 pages, to be proudly owned by all the mission minded Christians as a treasure.
- Glorify God and be blessed by reading this book about the mighty deeds of God in the History of Missions in India.
- Donation Rs. 30/- only [Only limited copies are available].

## మిషనరీ ప్రతిష్టాపన

చీరాలలోని శ్రీ డి. కిషోర్ బాబు గారు తాను పోషిస్తున్న మిషనరీ శ్రీమతి. మానినీ బేబర్త గారి మిషనరీ ప్రతిష్టాపనా కార్యక్రమం చీరాలలోని వాఇనెర స్వగృహమునందు జూన్ 11వ తేదిన ప్రభువు మహిమార్థమై ఘనంగా జరిగింది.

– సహో. వై. జాన్ స్టీఫెన్, మిషనరీ, నెల్లూరు






విజయవాడ నగరంలోని మెట్రోపాలిటన్ సంఘ సభ్యురాలైన శ్రీమతి అమ్మ్యాల గారి ద్వారా పోషింపబడుచున్న మిషనరీ శ్రీ నరేంద్రకుమార్ యొక్క ప్రతిష్టాపనా కార్యక్రమం జూన్ నెల 5వ తేదిన దైవజనులు రెవ. డా. బి. ఎబినేజర్ గారిచే ఎంతో ఘనంగా జరిగింది.

– రెవ. ప్రశాంత్ కుమార్, మిషనరీ, గుంటూరు

# పిప్రి సంఘ చరిత్ర



## ప్రారంభం నుండి జనవరి 2020 వరకు

### పుఖ్రాయన్ ఫీల్డు, కాన్పూర్ రీజియన్, ఉత్తర జోన్

రచయిత:
**శ్రీమతి. ఆగ్జస్ ఎడ్వర్డ్**

పిప్రి గ్రామం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని, రమాబాయి నగర్ జిల్లాలోని భోగ్నిపూర్ తాలూకాలో కేంద్రీకరించబడి ఉంది. ఈ గ్రామంలో మొత్తం 139 గ్రామ కుటుంబాలు నివసిస్తూ ఉండగా, 2011 జనాభా లెక్కల ప్రకారం, ఈ గ్రామ జనాభా 807 మంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అక్షరాస్యత శాతంతో పోల్చుకుంటే ఈ గ్రామ అక్షరాస్యత శాతం చాలా ఎక్కువ. ఈ గ్రామంలోని అత్యధిక శాతం అంటే 74.97% మంది షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు. ఇక్కడ ప్రస్తుతానికి షెడ్యూల్ తెగల వారు ఎవరూ నివసించడం లేదు. ఈ గ్రామ జనాభాలోని 248 మంది మైన్ కార్మికులు కాగా, 44 మంది రైతులు లేక కౌలు రైతులు, మిగతా 15 మంది వ్యవసాయ కూలీలు.

**ప్రారంభ పరిచర్య**

1979 డిసెంబర్ మాసమందు, శ్రీ విక్టర్ పకియ రాజ్ గారు, శ్రీమతి డైసి విక్టర్ గార్ల కుటుంబం పిప్రి గ్రామ పరిచర్యను ప్రారంభించింది. వారు ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయాలను, వివాహ వ్యవస్థను, ఆచారవ్యవహారాలను అణగ ద్రొక్కబడుతున్న స్త్రీల గురించి అధ్యయనం చేశారు. అనారోగ్యం పాలైన వారికై ప్రార్థించి మందులు ఇవ్వగా, దేవుడు స్వస్థతల నిచ్చారు. తల నిండా పురుగులతో బాధపడుతున్న ఒక బాలుని గమనించిన ఈ మిషనరీలు, అతడికి డెట్టాల్‌తో స్నానం చేయించి, అతనికై ప్రార్థించారు. దేవుడు అతని గాయాలను రెండు రోజుల్లోనే స్వస్థపరిచారు. జయరాం అనే మరో వ్యక్తికి పిల్లలు లేరు. అక్కడి మంత్రసాని జయరాం భార్యను పరీక్షించి ఆమెకు పిల్లలు కలగరని తేల్చిచెప్పింది. దానితో ఆ కుటుంబం వారు జయరాంకు రెండో పెళ్లి చేయాలని తలపెట్టారు. దానితో జయరాం భార్య గుండె పగిలిపోయింది. ఇదంతా గమనించిన శ్రీమతి డైసీ విక్టర్ గారు, ఆమెను ఓదార్చి దేవుడు ఆమెకు పిల్లలు ఇస్తారని ధైర్యం చెప్పారు. ఈ సంఘటన జరిగిన కొద్ది రోజులకే అంటే, జయరాం వివాహమైన 8 సంవత్సరాల తర్వాత దేవుడు వారికి ఒక బాబును అనుగ్రహించారు. పిప్రి గ్రామంలో వైద్య పరిచర్య ఎఫ్ఎంపిబికి ఎంతో గుర్తింపు తెచ్చింది. మనవారు యవ్వనస్థుల నిమిత్తం వయోజన విద్యా కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీ విక్టర్ పకియా రాజ్ గారి కుటుంబం గ్రామంలో ఆరాధన కేంద్రాన్ని ప్రారంభించగా అనేకమంది యవ్వనస్థులు, గ్రామస్థులు ఆ ఆరాధనకు హాజర-య్యేవారు. వారిలో అనిల్, ద్వారకా ప్రసాద్, సత్యప్రకాష్, భగీరథ్ మొదలైనవారు ఔట్రీచ్ పరిచర్య పట్ల ఆసక్తి చూపుతూ మనవారికి తోడుగా నిలిచేవారు. సంగీత వాయిద్యాలను సైతం వాయించేవారు. శ్రీరాం

రామేశ్వర్ గారికి చెందిన స్థలంలో ఒక తాత్కాలిక గదిని నిర్మించడం జరిగింది. దాని విస్తీర్ణం 15x8 అడుగులు. కొంతకాలం తర్వాత, మిషనరీలు ఆ గదిలో నివసించడం మొదలుపెట్టారు.

పిప్రి గ్రామ మొట్టమొదటి విశ్వాసియైన శ్రీ అనిల్ కుమార్ గారి సాక్ష్యం, ఆయన మాటల్లో..



“పిప్రి గ్రామస్థుడనైన నా పేరు అనిల్ కుమార్. శ్రీ విక్టర్ రాజ్ గారు, శ్రీ హిల్కియా గారూ, మరో ఇద్దరితో కలిసి మా ఊరికి వచ్చేవారు. వారు డోలక్ వాయిస్తూ, పాటలు పాడుతూ జీసస్ వీడియోలు ప్రదర్శించేవారు. 1979లో శ్రీ విక్టర్ గారు కల్పి నుండి వచ్చి మా గ్రామంలో నివసించడం ప్రారంభించారు. అంతకుముందు మాకు యేసుక్రీస్తు గురించి ఏమాత్రం తెలియదు. మొదట్లో మేము మిషనరీలకు అనేక ఇబ్బందులు కలుగచేసేవారం. 10-12 మంది కుర్రవాళ్ళం కలిసి వీడియో కార్యక్రమం మొదలైన తర్వాత కరెంటు వైర్‌లను కత్తిరించేవారము. వారిపై దుమ్ము పోసేవారము. అయినా వారు మమ్మల్ని ఏమాత్రం తిట్టేవారు కాదు, వాళ్ళు చిన్న పిల్లలు అంటూ మమ్మల్ని క్షమించేవారు. అప్పట్లో నేను 8వ తరగతి చదివేవాడిని. ఒకసారి నేను ఒక పిల్లవానితో గొడవపడి అతడిని బాగా కొట్టాలి, అనుకున్నాను. విక్టర్ భయ్యా మా ఇద్దరినీ పిలిచి, మాతో మాట్లాడి, మాకు యేసుక్రీస్తు గురించి తెలియజేశారు. మా కొరకు ప్రార్థించారు. ఆ ప్రార్థన ద్వారా నేను నా హృదయంలో ఎంతో శాంతిని పొందాను. నా తోటి బాలుడిపై నాకు ఉన్న శత్రుత్వం నాలో నుండి మాయమైపోయింది. కొంతకాలం తర్వాత నాకు తెలియని అనారోగ్యం సోకింది. నా ఒంటిపైన ఎన్నో గడ్డలు లేచాయి. మా తండ్రిగారు రైల్వేలో పని చేస్తూ ఉన్న కారణంగా ఆయన నన్ను భోపాల్, కాన్పూర్ పట్టణాల్లోని అనేక ఆసుపత్రులకు తీసుకువెళ్లి చూపించారు. అయితే, అక్కడి డాక్టర్లు నా అనారోగ్యానికి గల కారణాలు తెలుసుకోలేకపోయారు. వారిచ్చిన మందులు నాకు స్వస్థతను ఇవ్వలేదు. విక్టర్ భయ్యా నా స్వస్థత కొరకు మా ఇంటి వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. తరువాత రోజు నుండే నాకు స్వస్థత మొదలయింది. 15 రోజుల్లోనే నాకు పూర్తి స్వస్థత కలిగింది. మా కుటుంబం ప్రభువుపై విశ్వాసం ఉంచింది. నా ఒంటిపైన ఉన్న గడ్డ తాలూకు మచ్చలు సైతం మాయమైపోయాయి. ఈ సంఘటన తర్వాత నేను యేసుక్రీస్తును నా వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాను”.

శ్రీ అనిల్ గారు, ఆ తర్వాత ఎన్ఎస్ఎమ్‌లో చేరి, జార్ఖండ్ రాష్ట్ర ఇన్చార్జిగా పని చేశారు. భగీరథ్ అనే యవ్వనస్థుడు కూడా జూన్ 1986లో యేసుక్రీస్తును అంగీకరించారు. అతడు పాటలు పాడుతూ, వాయిద్యాలు వాయిస్తూ, ఆరాధనలో చురుకుగా పాల్గొనేవాడు. భగీరథ్ సహోదరుడైన బన్సీలాల్ కూడా యేసును అంగీకరించి, తన పేరును యేషు కుమార్‌గా మార్చుకున్నారు.

## సంఘ ఎదుగుదల

సహోదరిల సహాయంతో పిప్రి గ్రామంలో విబిఎస్ నిర్వహించబడింది. గ్రామమంతా విబిఎస్ కొరకు కలుసుకునేది. విబిఎస్ కార్యక్రమాలకు కల్కసింగ్ అనే త్రాగుబోతు అనేక ఇబ్బందులు కలిగిస్తూ, బెదిరించేవాడు. అయితే ప్రార్థన ద్వారా అవన్నీ తొలగిపోయాయి.

శ్రీ అనిల్ గారి సమీప బంధువైన శ్రీ ద్వారకా ప్రసాద్ కూడా యేసును అంగీకరించాడు. అతను ఇంగ్లీష్‌లో లాంగ్వేజ్‌లో బలహీనంగా ఉండేవాడు. ఎస్.ఎస్.ఎల్.సి పరీక్షలు వ్రాయడానికి సిద్ధపడుతూ ఉండేవాడు. శ్రీ విక్టర్ పకియరాజ్ గారు అతని కుటుంబం, ద్వారకా ప్రసాద్ ఇంగ్లీష్ నేర్చుకోవడంలో ఎంతో సహకరించింది. అతను ఆ పరీక్షలో ఉత్తీర్ణుడై భారత సైన్యంలో ఎంపికయ్యాడు. అతని శిక్షకుడు సైతం క్రైస్తవుడు కావడంతో ఆదివారాలు అతడిని ఆరాధనకు వెళ్ళడానికి అనుమతి ఇచ్చాడు. భారత సైన్యంలో చేరి

న తర్వాత కూడా ద్వారకా ప్రసాద్ మన మిషనరీలకు ఉత్తరాలు వ్రాస్తూ ఉండేవాడు. వివాహానంతరం అతడు, తన భార్యతో కలిసి 1985 నవంబర్ 17న సంఘంలో చేరాడు.

1986 జనవరిలో శ్రీ విక్టర్ పకియ రాజ్ గారు కుటుంబ సమేతంగా బస్తీ ఫీల్డ్‌కు వెళ్లడంతో, పుఖ్రాయన్ ఫీల్డు బాధ్యతలను శ్రీ పి ఎడ్విన్ గారు స్వీకరించారు. యవ్వనస్థులైన భగీరథ్, అనిల్‌లు మన మిషనరీలకు వాలంటీర్లుగా సహకరిస్తూ వేసవి సెలవులు గడిపేవారు. 1990 వరకు పిప్రి విశ్వాసులు, పుఖ్రాయన్ ఆరాధనకు హాజరయ్యేవారు.

1990 లో పిప్రి గ్రామంలోనే ఆరాధన ప్రారంభమయ్యింది. అనేక సమస్యలతో, కొన్నిసార్లు ఆరాధన ఆగిపోయేది, మరలా తిరిగి ప్రారంభమయ్యేది. 1997లో శ్రీ రాంకుమార్ గారి వరండాలో ఆరాధన తిరిగి ప్రారంభమై, సాయంకాలాలు నిర్వహించబడేది. ఆ తరువాత శ్రీ జైబీర్ సింగ్ గారి తండ్రి గారైన శ్రీ జిలేధర్ గారి ఇంటి వద్దకు తరలించబడింది. 2005లో పిప్రి చర్చి నిర్మించబడే వరకు ఆరాధన అక్కడే కొనసాగింది. 2017 మార్చి వరకు, ఈ సంఘంలో 228 మంది బాప్తిస్మం పొందారు.

### సంఘ సమాజము

ఎడతెగని ప్రార్థనలు, దైవ కృపతో, 1998 వే నెలలో, రైల్వే లైన్ దగ్గర పిప్రి చర్చికి స్థలాన్ని కొనడం జరిగింది. ఈ స్థలం వైశాల్యం- రెండు బిఘాలు, అంటే ఒక ఎకరం. పిప్రిలో ఎల్‌టిఐను, చిల్డ్రన్ హోంను నిర్మించతలపెట్టిన కార్యక్రమాలు ముందుకు కొనసాగలేదు. పిప్రి సంఘంలో - పిప్రి, నగసియ, చందాపూర్, సజౌర్, హల్దల్‌పూర్, కల్పి, అమ్రౌద, బార దౌలాపూర్, ధీర్పూర్ గౌర్, భోగ్నిపూర్ గ్రామస్థులు సభ్యులుగా ఉన్నారు. వీరందరూ- చమర్, శంక్వర్, దొహరే, వాల్మీకి తెగలకు చెందిన వారు.



పిప్రి చర్చి పేరు- ప్రభు ఈషు మసీహ్ సత్సంగ్ భవన్. 1998 అక్టోబరులో తిరునల్వేలి ప్రార్థనా బృంద సభ్యులు మరియు రెవరెండ్ విన్ ఫ్రెడ్ గార్లు ఈ చర్చికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం వరల్డ్ మణి గారి సమక్షంలో జరిగింది ఈ చర్చి వైశాల్యం 30x20 అడుగులు. 2005 సెప్టెంబర్ 18న ప్రతిష్టించబడిన ఈ చర్చికి దాత - రెవ. అజర్యా రాజ్ కుమార్ గారు. శ్రీ విక్టర్ పకియా రాజ్ గారి కుటుంబం తర్వాత, ఈ ఫీల్డ్‌లో దాదాపు 40 మంది మిషనరీలు పరిచర్య చేశారు.

విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు పలు ప్రార్థన బృందాలను ప్రారంభించారు. ఇవి చందాపూర్, కల్పి, సజౌర్, అమ్రౌధలలో కొనసాగుతున్నాయి. కల్పిలో రెండు ప్రదేశాలలో ప్రార్ధనా కూడికలు నిర్వహించబడుతున్నాయి. ప్రతి గ్రామంలో, రెండు మూడు కుటుంబాల వారు కలిసి ప్రార్థనలకు హాజరవుతారు. ప్రతివారం నిర్వహించబడే ఆరాధనకు 25 నుండి 40 మంది హాజరవుతారు. స్థానిక సువార్తికుడు లేక సంఘ పెద్దలు ఈ ఆరాధనను నడిపిస్తారు. పిప్రి సంఘం- జైబీర్ సింగ్ అనే సమ్మిళిత మిషనరీని పంపగలిగింది. ఆయన రాజస్థాన్‌లో పరిచర్య చేస్తున్నారు. అలాగే శ్రీ నందు కిషోర్ స్థానిక సువార్తికునిగా పుఖ్రాయన్ ఫీల్డ్‌లోని ఖ్రియన్ పూర్ చర్చిలో పరిచర్య చేస్తున్నారు.

### ప్రార్థనాంశాలు

ప్రార్థన బృందాలు, క్రమబద్ధంగా నిర్వహించబడుటకు- ప్రార్థన వీరుల సంఖ్య ఎదుగుదల కొరకు.

విశ్వాసులు మంచి సాక్ష్య జీవితాలు జీవించుట కొరకు, తద్వారా అనేక మంది క్రీస్తు రక్షణ జ్ఞానంలోనికి వచ్చుటకు.

దేవుడు, తన సేవకులకు మంచి దైవవాక్యం అందించే బలవంతులుగా చేయుటకు.

రానున్న రోజులలో, ఈ సంఘం నుండి అనేకమంది సమ్మిళిత మిషనరీలు, సువార్తికులు లేపబడుటకు.

**1**
**జూలై**
**శుక్రవారం**

## పుట్టిన రోజు

అలియాకిం జెన, శ్రీమతి దీపికా అలియాకిం, హరమోహన్ ప్రభుదాస్, జుబరాజ్ బర్దన్, హెన్రీ, సంజయ్ కుమార్ బీరో, శ్రీమతి ప్రిన్సెస్ రొసిట్టా లక్ష్మణన్, శ్రీమతి జోతి నిర్మల పుష్పరాజ్, శ్రీమతి మనోజ్ కుమార్ పాణి, శ్రీమతి జగదీశ్వరి బాలాజి, శ్రీమతి దినేష్ కుమార్, అరుణ్ ఘంటా, శ్రీమతి ఊర్వశి దిగల్

## జమ్ము
# బసోహ్లీ

## సర్కార్ రమేష్ భాయ్ & సునీత

8 గ్రామాలలో 750 మందికి కొత్తగా సువార్త. ఒక ఆరాధన బృందం ప్రారంభం. సువార్తకు బహుగా స్పందిస్తున్న మహ్సా తెగవారు. క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగపరచడానికి సిద్ధపడుతున్న 8 మంది.

2 వేర్వేరు ప్రాంతాలలో, తమ గృహాలను ఆరాధనకై తెరచిన ఇద్దరు విశ్వాసుల కొరకు. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న రాకేష్, రుస్తుమ్‌ల స్వస్థతల కొరకు. సప్న దేవికి సంతానం కలుగుటకు.

# నరోత్

## జీవర్ జోస్వ & ప్రియ దేవి

అవుట్‌రీచ్ పరిచర్య ద్వారా 5 గ్రామాల్లోని 1,178 మంది సువార్తను అందుకున్నారు. ముగ్గురు వ్యక్తులు క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగపరిచారు. అనేక హింసలు, శ్రమల కారణంగా పండోరి గ్రామంలో నిలిచిపోయిన ఆరాధనా కార్యక్రమం పునఃప్రారంభం అయ్యింది. ఆరాధనకు హాజరవుతున్న ఇద్దరు గుజ్జార్ తెగవారు. సక్తా చాక్ గ్రామ రాణి చేతికి అయిన గాయానికి శస్త్రచికిత్స అవసరం అవుతుంది అంటున్న డాక్టర్లు, అలా కాక దైవ కృపతో స్వస్థత లభించుటకు.

మాషా తెగ వారు క్రీస్తును అంగీకరించడానికి ఉన్న అనేక అవరోధాలు తొలగిపోవుటకు. మన పరిచర్యకు అనేక అవరోధాలు కలిగిస్తున్న-సువార్త వ్యతిరేకి, రాష్ట్ర ఉపాధ్యక్షుడైన జ్ఞాన్ సింగ్ పఠానియ మారుమనస్సు కొరకు. మన విశ్వాసులను తప్పుత్రోవ పట్టిస్తున్న స్వతంత్ర పాస్టర్లు, సువార్తికుల మారుమనస్సు కొరకు. సువార్త అందిస్తున్న వ్యక్తులందరిపై ఫిర్యాదులు నమోదు చేయమని ప్రోత్సహిస్తూ, మన పరిచర్యకు వ్యతిరేకంగా రహస్య మంతనాలు జరుపుతున్న కొత్వాల్ (పోలీసు అధికారి) మారుమనస్సు కొరకు. గతంలో అనేక హింసలకు గురైన పండోరి సంఘం, నేడు మరింతగా బలపడి, అంతం వరకు క్రీస్తు కొరకు సాక్షిగా నిలబడుటకు.

2
జూలై
శనివారం

**పుట్టిన రోజు**

శ్రీమతి ప్రభ కమలి గాడ్విన్, శ్రీమతి వసావ హన్నా థామస్‌భాయ్, శ్రీమతి ఝరనా పరిచ్చా బిపిన్

## హిమాచల్ ప్రదేశ్

### రాంపూర్

### డాజ పావో గ్నైట్ & ఫ్లోరెన్స్

479 మందికి సువార్త. 6 గ్రామాలకు కొత్తగా సువార్త. క్రీస్తు మందలో చేరిన నలుగురు. 10 కొత్త నిబంధనలను పంచాము. వేరొకరి ఖాతాలోకి జమ చేయబడిన మీనా డబ్బు, దైవకృపతో తిరిగి ఆమె ఖాతాలో జమ చేయబడింది. మద్యపాన బానిసత్వం నుండి విమల భర్తకు విడుదల. మన పరిచర్య వాలంటీరు ఫోన్ ద్వారా ప్రార్థన చేయగా బ్రెస్టా దేవి కుమారుడైన లక్కీకి జ్వరం నుండి స్వస్థత.

క్రీస్తు విశ్వాసం నుండి మరలి పోతున్న మన విశ్వాసి ధర్మేంద్ర మారుమనస్సు కొరకు. దివ్యాంగుడైన ముసా?న్ మానసిక ఎదుగుదల కొరకు. కాశీపథ్ లోని విశ్వాసులు, భవిష్యత్తులో రాబోయే విపత్కర పరిస్థితులన్నిటిలో ధైర్యంగా నిలబడుటకు. ఊబకాయం నుండి 'పరీక్ష' స్వస్థత కొరకు.

### రొహ్రు

### జాన్సన్ శంకర్ & జెబరాణి

3 గ్రామాలలోని 670 మందికి క్రొత్తగా సువార్త. 40 కొత్త నిబంధనలను, 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. విషపురుగు కాటు నుండి గోక్డు దేవికి దైవ స్వస్థత. కుటుంబ ఒత్తిడితో విశ్వాసం నుండి మరలిపోతున్న అబ్లీ దేవి. వెన్నెముక కండరాల ఒత్తిడికి చికిత్స పొంది, దైవ స్వస్థత అనంతరం తిరిగి ఫీల్డ్‌కు చేరిన జయరాణి. కిడ్నీలో రాళ్లకు స్టంటు శస్త్రచికిత్స చేయించుకున్న మన వాలంటీరు షేర్ సింగ్, ఇప్పుడు స్టంటు తీసివేసిన తరువాత సాధారణ జీవితం జీవించగలుగుతున్నాడు. డాక్టర్ల ద్వారా కష్టతరమైన కాన్పు అని తెలియజేయబడిన నిఖితకు సుఖప్రసవం జరుగుటకు. క్రీస్తును బహిరంగంగా అంగీకరించడానికి అత్యాసక్తి చూపుతున్న నయ్లి గ్రామంలోని 4 కుటుంబాల వారు.

శివరామ్, దేవ్‌చంద్ కుటుంబాల పునరుజ్జీవం కొరకు. చర్మ వ్యాధుల నుండి దివ్య, రిషబ్‌ల స్వస్థతల కొరకు. దురాత్మలబారి నుండి మన నూతన విశ్వాసి నీమ విడుదల కొరకు. నిస్సహాయ వృద్ధ దంపతులైన నర్ బహదూర్ – పబి కొరకు.

3 జూలై ఆదివారం

**పుట్టిన రోజు**

కరుణాకరన్, శ్రీమతి ప్రిన్సెస్ నగోమి విక్టర్

## అన్ని

### గిన్‌సావ్మ్ & చోంగ్ హోయ్ కిం, శంకర్ & రూత్ మేరి

2 క్రొత్త గ్రామాల ఔట్రీచ్ పరిచర్య ద్వారా 250 మందికి సువార్త. క్రీస్తు మందులో చేరిన ఇద్దరు. 20 కొత్త నిబంధనలను, 5 సంపూర్ణ బైబిల్స్‌ను పంచాము. ఇంటి నిర్మాణ సమ-యంలో 15 అడుగుల ఎత్తు నుండి కిందపడిన దేవుడు కాపాడారు, అతను వెన్నెముక, కాళ్ళ దెబ్బలతో బయటపడ్డాడు. దైవకృపతో తన ఉద్యోగాన్ని తిరిగి పొందిన సంతోష్.

గర్భాశయ క్యాన్సర్ నుండి సుఖ్మ దేవికి, బ్రెయిన్ క్యాన్సర్ నుండి చురారామ్ స్వస్థత కొరకు. దురాత్మబారి నుండి సైముదేవి విడుదల కొరకు. సవాయి, డేల్సు గ్రామాలు సువార్తకై తెరవబడుటకు.

## కర్గో

### పవన్ కుమార్ & ప్రభాషిణీ దేవి

పరిచర్య నిమిత్తమైన ఈ ఫీల్డ్ సర్వే విజయవంతం అయ్యింది. దురాత్మబారి నుండి బఘ గ్రామ యామినికి దైవ విడుదల. మన ఆరాధనకు క్రొత్తగా ఇద్దరు వ్యక్తులు హాజరవుతున్నారు. సునీ ప్రాంత పరిచర్యకై కొత్త పరిచయాలు ఏర్పడ్డాయి.

విశ్వాసం నుండి జారిపోతున్న వారి పునరు-జ్జీవం కొరకు. తప్పుడు అభియోగాలపై జైలులో ఉన్న జయరాం త్వరగా విడుదల అవుటకు. మొట్టమొదటిసారిగా తల్లిదండ్రులకు దూరంగా దోహ్నాపూర్- సంతోష విద్యాలయ బోర్డింగ్ పాఠశాలలో చేరిన మన మిషనరీ కుమార్తె, తల్లిదండ్రులు - బాలికకు దేవుడు శాంతి సమాధానాలు నెలకొల్పుటకు.

## సువార్తకై మూసివేయబడిన తలుపులు తెరుచుకుంటున్నాయి

ఒడ్డిస్సాలోని రిమూలి మిషన్ ఫీల్డ్‌కు చెందిన త్రిలోచాంద్ పూర్ గ్రామంలో రోమన్ క్యాథలిక్ మిషనరీలు ఎంతో పరిచర్య చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం ఎదురైన వ్యతిరేకతల మధ్య ఫాదర్ మార్టిన్ గారు చంపబడ్డారు. దానితో ఆ గ్రామంలో పరిచర్య మూసివేయబడింది . ప్రస్తుతం మన మిషనరీలు ఆ ప్రాంతానికి చేరుకుని, విశ్వాసుల కొరకు ప్రార్థించగా, వారు పరిశుద్ధాత్మ దేవుని శక్తిని అనుభవించగలిగారు. దీనిని ఆసరాగా తీసుకుని మన మిషనరీలు ఆ గ్రామంలో పరిచర్యను ప్రారంభించ తలపెట్టారు. ఇందుకై మనందరి ప్రార్థనను కోరుకుంటున్నారు.

## 4 జూలై సోమవారం

### పుట్టిన రోజు

శ్రీమతి లౌడ్సి డైలిస్ అరుల్‌మోని, సత్య ప్రకాష్, శ్రీమతి అమోజిత బినిత్ ప్రసాద్

# పంజాబ్

## మొగ

### జస్టిన్ సరళ్ & ఝాన్సీ రాణి

350 మందికి సువార్తను అందించుటలో దైవకృప. 6 గురు క్రీస్తుని అంగీకరించారు. ఔట్రీచ్ బృందం వారు 2 గ్రామాలకు కొత్తగా సువార్త అందించారు. 350 కరపత్రికలు, 5 క్రొత్త నిబంధనలను పంచాము. కిడ్నీ రాళ్ళు నుండి రాణికి ,పైల్స్ నుండి ప్రవీణ్ కౌర్‌కు స్వస్థతలు. యాక్సిడెంట్‌బారి నుండి వికలాంగుడైన గోపీకి దైవ కాపుదల.

విశ్వాసం నుండి తొలగిపోతున్న వారి పునరు-జ్జీవం కొరకు. మన పరిచర్య విస్తరణకై అనేకమంది మిషనరీలు- సువార్తికులు మన పరిచర్యలో చేరుటకు. ధరంకోట్ సంఘం, స్వయంప్రతిపత్తి సాధించుటకు. మద్యపానం మత్తుపానీయాల బానిసత్వం నుండి ఈ ప్రాంత కుటుంబాల విడుదల కొరకు. మన విశ్వాసులైన -రజనీ కౌర్, జ్యోతి, కంజల్, అమన్‌లకు దైవ భక్తిగల జీవిత భాగస్వాములు దొరుకుటకు. పక్షవాతం నుండి దేజిందర్ సింగ్, జస్బీందర్ సింగ్‌ల స్వస్థత కొరకు. దేవుడు, రిక్కీ, రసన్, మమత, రిజన్, సీమ, సుక్కీ కౌర్ మన్దీప్‌ల ను పిల్లలతో ఆశీర్వదించుటకు. దురాత్మల బారి నుండి గుల్వంత్ సింగ్, ఏకాందీప్, మన్‌ప్రీత్‌లకు విడుదల కలుగుటకు. మెదడులో కణితి నుండి అమరీందర్ సింగ్ స్వస్థత కొరకు.

## సంగూర్

### గింభల్ దిలీప్ భాయ్ & జ్యోతి

క్రీస్తు మందలో చేరిన ఒక విశ్వాసి. 4 బైబిళ్ళను పంచాము. వివాహితుడైన కుమారుని మరణంతో విశ్వాసం నుండి జారిపోయిన నప్పె సింగ్ - కృష్ణ దేవిలు: అయితే, దురాత్మబారి నుండి విడుదల పొందిన తర్వాత పునరుజ్జీవం చెందారు. మంచి విశ్వాసి, యవనస్థురాలైన భార్య మరణంతో కొంతకాలం పాటు విశ్వాసం నుండి తొలగిపోయిన అమన్‌దీప్ సింగ్‌కు పునరుజ్జీవం. మద్యపాన బానిసత్వం నుండి విజయ్ సింగ్‌కు దైవిక విడుదల. కాలికి స్పర్శజ్ఞానం కోల్పోయిన విక్కీకి దైవ స్వస్థత.

బదిలీల కారణంగా క్రొత్త మిషన్ ఫీల్డ్‌లకు వెళ్ళిన వారందరూ ఆయా ఫీల్డులలో త్వరగా స్థిరపడి, బలంగా దైవ పరిచర్య చేయుటకు. మన పరిచర్యకు కొత్తగా పరిచయమైన సోమ్లా, అతని గొంతు క్యాన్సర్ స్వస్థత కొరకు. లివర్ సమస్యతో బాధపడుతున్న ధారాసింగ్, కిడ్నీలో సిస్టులతో బాధపడుతున్న మన సండే స్కూల్ టీచర్ రజనీల స్వస్థతల కొరకు. దురాత్మబారి నుండి పారో కౌర్ విడుదల కొరకు.

## 5 జూలై
మంగళవారం

### పుట్టిన రోజు

శ్రీమతి పుష్పంజలి ధృబరాజ్, శ్రీమతి నీలా హస్దా ముర్ము, శ్రీమతి మేదంకి శ్రీనివాసరావు, శ్రీమతి దేవి రాణి జయబీర్ సింగ్, శ్రీమతి సుబిల విను, శివశంకర్, శ్రీమతి దిగుమర్తి ప్రశాంతి, శ్రీమతి కిరణ్ దేవి అఖిలేష్, శ్రీమతి ప్రమీలా సింగ్ లిమ్మ, హన్నాసింగ్

## లెహ్రాగగా

### ఇస్సాక్ ఆబెల్ & అన్నా రోసలిన్

5 గ్రామాలలో 460 మందికి సువార్త ప్రకటించాం. 5 క్రొత్త నిబంధనలను, 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. 3 గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించాం. 2 సామూహిక ఔట్రీచ్ కార్యక్రమాలు నిర్వహించాం. అంతర్గత ఇబ్బందులు ఎదురవుతున్నా, 5 కుటుంబాల వారు క్రమంగా ఆరాధనకు హాజరవుతున్నారు.

గ్రామంలోని ఒకరి మృతి కారణంగా ఆగి పోయిన ఇయొర్ జగత్పుర గ్రామ ఆరాధన పునఃప్రారంభం కొరకు. మన పరిచర్యను విడిచి వెళ్లి, మన పరిచర్యకు అనేక ఇబ్బందులు కల ుగజేస్తున్న సుఖ్చైన్ సింగ్ మారుమనస్సు కొరకు. మన పరిచర్యకు పరిచయమైన ముగ్గురు నూతన వ్యక్తుల రక్షణార్థం. నిర్వహించ తలపెట్టిన విబిఎస్ కార్యక్రమాలకు అనేకమంది అవిశ్వాసులు హాజరవుటకు.

## భటిండ

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుత, ప్రతాప్ రహాంగ్ & రష్మీ ప్రభ

2 గ్రామాలలోని 1,130 మందికి సువార్త. క్రీస్తును అంగీకరించిన 5 గురు. 500-600 చక్కెర స్థాయిలతో బాధపడుతున్న క్వాదబన్నా గ్రామ లవ్ప్రీత్‌కు దైవ స్వస్థత.

భటిండ సంఘ పరిచర్యకు అనేక మంది యవ్వనస్థులు తమను తాము అప్పగి ంచుకొనుటకు. ఎయిడ్స్ వ్యాధి నుండి పూజకౌర్ కు, మానసిక రుగ్మత నుండి మంజిత్‌కౌర్ కు– దురాత్మ బారి నుండి ఆమె భర్తకు స్వస్థత కలుగుటకు. మద్యపాన బానిసత్వం నుండి భుచోమండి, కుల్దీప్ సింగ్, సరబ్జీత్, కాకూ సింగ్‌ల విడుదల కొరకు.

6
జూలై
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## పుట్టిన రోజు

శ్రీమతి మెబెల్ ఫ్లారెన్స్ శామ్యూల్, శ్రీమతి టెక్కం సంగీత సునీల్ కుమార్, శ్రీమతి టెక్కం సునీత శ్రీనివాస, శ్రీమతి సలోమి హన్స్డా

## జైతు

### చిత్తరంజన్ టాండీ & తేజస్విత

క్రీస్తు రక్షణ జ్ఞానంలోనికి వచ్చిన 14 మంది. 2 గ్రామాలలోని 960 మంది మొట్టమొదటిసారిగా సువార్త విన్నారు. దురాత్మలబారి నుండి - జల్ కౌర్, మందెర్ కౌర్, బిందెర్ కౌర్, సుఖ్ పాల్ కౌర్, కుల్దీప్ కౌర్, సత్నామ్ సింగ్, సుర్జిత్ కౌర్, బిట్టు సింగ్, అమ్రిత్ పాల్ సింగ్‌లకు దైవిక విడుదల. ఆత్మల రక్షణ శిక్షణా శిబిరానికి హాజరైన విశ్వాసులు, పరిచర్యకు సహాయ సహకారాలుగా ఉండాలనే దృఢనిశ్చయం పొందారు. డ్రగ్స్ వ్యసనం నుండి బిట్టు సింగ్, రాజన్ కుమార్, సత్నామ్ సింగ్‌లకు దైవిక విడుదల. రక్తస్రావం నుండి పూజా కౌర్, హేమలతలకు దైవ స్వస్థత. బల్దేవ్ సింగ్ ఇంటిలో నిర్వహించిన సత్సంగ్ వలన అతనికి దురాత్మల వలన కలిగిన అనారోగ్యం నుండి దైవిక విడుదల.

రోమన, బుర్జ్ అనే కొత్త గ్రామాలలో మన పరిచర్యకు మంచి స్పందన లభిస్తోంది. మన పరిచర్యకు అవరోధాలు కలిగిస్తూ, మన విశ్వాసలపై దుష్ట పూజలకు పాల్పడుతున్న మన్ప్రీత్ సింగ్, అమ్రిత్ పాల్ అనే మాంత్రికుల మారుమనస్సు కొరకు. మద్యపాన బానిసత్వం నుండి కుల్దీప్ సింగ్, గౌరీ సింగ్, హేమరాజ్ సింగ్‌ల విడుదల కొరకు.

## బటాల

### వల్వి నేతాజీ & కల్పన

7 గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య నిర్వహించాం, మొట్టమొదటిసారిగా 1000 మందికి సువార్త. క్రీస్తు అంగీకరించిన ఒక వ్యక్తి. 5 ప్రదేశాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శన. వెన్నెముక డిస్క్ సమస్య నుండి విక్కీకి స్వస్థత. దురాత్మబారి నుండి సర్తాజ్ సింగ్‌కు దైవిక విడుదల.

దురాత్మలబారి నుండి నవనీత్ కౌర్ బిందోల విడుదల కొరకు. మానసిక అస్థిరత నుండి రేణుకకు, సెగ గడ్డల కారణంగా ఒళ్ళంతా మంటలతో బాధపడుతున్న హర్మాన్ అనే చిన్న పాప స్వస్థతల కొరకు.

**7**
**జూలై**
**గురువారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి జానె అముతా ఇరైపిచ్చై,
చిత్తరంజన్ టాండి, దీపార్తన,
శ్రీమతి దీపికారాణి పాణి

# హర్యానా
## జీవన నగర్

### ఆలియా కిమ్ జెన & దీపిక జెన

395 మందికి కొత్తగా సువార్త. 66 కొత్త నిబంధనలను 2 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. 40 గ్రామాలలో ఫాలో అప్ పరిచర్య నిర్వహణ. క్రీస్తును అంగీకరించిన 12 మంది. బిష్ణోయి అనే ఉన్నత వర్గం ప్రజల నివసించే డాబావాలి సెంటర్ ప్రాంతంలో మన విశ్వాసులకు, సువార్తికుని కుటుంబానికి ఎదురైన వ్యతిరేకత నుండి దైవ కాపుదల. డాబావాలి సబ్ సెంటర్‌లోని 8 ప్రాంతాలలో, మహిళా ప్రార్థన బృందాల ఏర్పాటు.

సువార్త విని, మన ఆరాధనకు హాజరవుతున్న వారు క్రీస్తును త్వరగా అంగీకరించుటకు. డ్రగ్స్ బానిసత్వం నుండి బుధియ గ్రామ సత్పాల్ సింగ్ విడుదల కొరకు. దురాత్మబారి నుండి హర్ప్రీత్ కౌర్ విడుదల కొరకు.

## కలన్‌వాలి

### విజయకుమార్ & జెబాల

200 మందికి సువార్త. 14 కొత్త నిబంధనలను పంచాం. క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి. 23 గ్రామాలకు ఫాలో అప్ పరిచర్య. క్షేత్రస్థాయి యువనస్థుల కూడికలో పాల్గొన్న 25 మంది యువనస్థులు. కుకన్ వాలీ గ్రామంలో దురాత్మల బంధకాలలో వున్న దర్శన్ సింగ్ కుటుంబానికి దైవిక విడుదల.

క్యాన్సర్ వ్యాధి నుండి స్వస్థత పొంది, ముఖంపై ఇన్ఫెక్షన్, నొప్పులతో బాధపడుతున్న కలన్‌వాలి గ్రామ బిందర్ స్వస్థత కొరకు. మద్యపాన బానిసత్వం, 5 ప్రక్కటెముకలలో ఫ్రాక్చర్‌తో బాధపడుతున్న మోతీరాం స్వస్థత కొరకు. గుండెలో రంధ్రంతో బాధపడుతున్న హర్జిత్ సింగ్ అనే ఒక సంవత్సర వయసున్న బాల ుని స్వస్థత కొరకు. డ్రగ్స్ బానిసత్వం నుండి కలన్‌వాలీ మండి గ్రామ అనూప్ విడుదల కొరకు.

**8**
**జూలై**
**శుక్రవారం**

### పుట్టిన రోజు
బ్రైట్ జయకుమార్, బిదూష్ కుమార్ నాయక్,
శ్రీమతి ప్రభాసిని పవన్ కుమార్

## ఉత్తరాఖండ్
## నానక్ మత్త

### శివ కుమార్ & సుశీల మారక్

8 గ్రామాలలోని 104 మందికి సువార్త. 30 కొత్త నిబంధనలను, 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. మూడు గ్రామాలలో ఫిల్మ్ పరిచర్య నిర్వహణ. సువార్తకు బహుగా స్పందిస్తున్న హర్ దాస్ పూర్ గ్రామం .పక్ష వాతం నుండి గుర్నామ్ సింగ్ కు స్వస్థత.

తన కుటుంబంలోని విశ్వాసులకు అవరోధాల కలిగిస్తున్న రింకు తండ్రి గారి మారుమనస్సు కొరకు. నడవలేకపోతున్న మూడు సంవత్సరాల తన్ను, మాట్లాడలేకపోతున్న అన్మూత్ కౌర్ అనే చిన్న పాపల స్వస్థత కొరకు. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న సత్నాంసింగ్ కుటుంబంలోని 5 గురి స్వస్థత కొరకు. ఇస్లాం నగర్‌లోని అమ్రిత్ సింగ్‌కు దైవభక్తిగల జీవిత భాగస్వామి లభించుటకు.

## దినేష్ పూర్

### రామసామి జెరోమ్

2 గ్రామాలకు సువార్త, 60 మంది సువార్త విన్నారు. క్రీస్తును అంగీకరించిన 6 గురు. 4 నెలల క్రితం భర్తను కోల్పోయిన రాజరాణికి మూడుసార్లు గుండెపోటు రావడంతో శస్త్రచికిత్సకు వెళ్లనున్నది. భారీ వర్షాలు పెనుగాలుతో అనేక పెద్ద భవనాలు కూలిపోగా, మన విశ్వాసి లక్ష్మణ్ రేకుల ఇంటికి దైవ కాపుదల. మచిలీ రాజ్ పుత్ చర్మవ్యాధికి దైవ స్వస్థత.

క్రీస్తుయందలి విశ్వాసం వలన కుటుంబం నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్న మచిలీ. త్రాగుబోతు భర్త వేధింపులు కారణంగా విశ్వాసం నుండి తప్పిపోతున్న క్రిష్ణ. హోటల్, వంటశాలలుగా ఉపయోగపడుతున్న గుడిసెలను కోల్పోయిన అమర్ సింగ్, బబ్లు, జితేన్ కుటుంబాల ఆదరణ కొరకు. క్రిష్ణ కాలనీలో ఎటువంటి సువార్త కార్యక్రమాలు నిర్వహించరాదని మన విశ్వాసుల ను బెదిరిస్తున్న రాహుల్ తివారి మారుమనస్సు కొరకు. థైరాయిడ్ కారణంగా గొంతు వాపుతో బాధపడుతూ వివాహం కోసం ఎదురుచూస్తున్న ముస్కాన్ స్వస్థత కొరకు.

**9**
**జూలై**
**శనివారం**

# ఢిల్లీ
## పత్పార్ గంజ్

పి. జి క్రిస్టఫర్ మాబెల్

219 మందికి కరపత్రికలు, 56 కొత్త నిబంధనలు, 16 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. 435 మందికి సువార్త. 119 మందికి వ్యక్తిగత సువార్త. మన ఆరాధనలకు హాజరవుతున్న అనంతరం, మంజు భర్తకు మంచి ఉద్యోగం లభించింది. త్రిలోకపురి సంఘం తమ 43వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ, ఈ సంఘ అభివృద్ధికై ఎంతో శ్రమించిన మాజీ మిషనరీని బట్టి దేవుని ఎంతగానో స్తుతించింది. దేవుని పరిచర్యకు తన సంపూర్ణకాల జీవితాన్ని సమర్పించుకున్న కృష్ణవేణి. ఢిల్లీ పోలీస్ ఆఫీసర్ ఉద్యోగంలో పదోన్నతి పొందిన సందీప్.

సాజ్వాన్ నగర్ కాలనీ, సిజిఆర్సి, బల్వంత్ నగర్‌లలో సంఘాలు నిర్మించడానికి ప్రణాళికలు జరుగుతూ ఉండగా, ఆయా సంఘాల ఆరాధనకు హాజరవుతున్న వారు క్రీస్తులోని తమ విశ్వాసాన్ని బహిరంగపరచుటకు. తరచుగా మతవిద్వేషాలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్న పత్పార్‌గంజ్ ప్రాంతంలో శాంతి నెలకొనేందుకు. ఈ ప్రాంతంలో, ప్రభుత్వంచే నిషేధించబడిన పదార్థాలను అక్రమంగా అమ్ముతున్న వారి మారుమనస్సు కొరకు. ఒకే మాతృ కుటుంబంలో జీవిస్తున్న పిల్లలు, నిస్సహాయ , అనాధ ఆడపిల్లలకు క్షేమకరమైన బోర్డింగ్ పాఠశాలలు లభించుటకు. పక్షవాతపోటు నుండి– రాంకిషోర్, మహేందర్, దేవేందర్, దయామణిలకు, ఫిట్స్ నుండి 17 ఏళ్ల మోహిత్‌కు, క్యాన్సర్ నుండి కృష్ణ తల్లి గారికి , వెన్నెముక డిస్క్ సమస్య నుండి సోను అబ్రహంల స్వస్థతల కొరకు. దేవుడు –గౌరీ, లత, సుశీల, మంజు, ఆషా, సర్వేష్, జయలక్ష్మి, రుక్మిణీలను బిడ్డలతో ఆశీర్వదించుటకు

## శ్రమలు హింసల ద్వారా కొత్త ఇల్లు.

చత్తీస్‌ఘర్ రాష్ట్రంలోని బందే మిషన్ ఫీల్డ్‌లో నికొండ గ్రామంలో నివసించే మన విశ్వాసులకు గ్రామస్థుల నుండి అనేక సమస్యలు ఎదురయ్యాయి. వారు మన విశ్వాసుల ఇళ్లపైకి ఎక్కి పైకప్పులు తీసివేశారు. అయినప్పటికీ మన విశ్వాసులు చలించలేదు, వారు ఎంతగానో ప్రార్థించారు. ప్రభుత్వం వారందరికీ కొత్త ఇళ్లు కట్టుకోవడానికి ఆజ్ఞలు మంజూరు చేసింది.

10 జూలై ఆదివారం

**పుట్టిన రోజు**

శ్రీమతి దేవిక కిరుబా కుల్లు,

శ్రీమతి మోహన టైటస్,

శ్రీమతి బినితా టొప్పొ పౌలస్,

శ్రీమతి మల్లా విద్యాసాగర్, జగ్మోహన్ సింగ్

## రాజస్థాన్
## హనుమాన్ ఘర్

### రాజు నాయక్ ఝూన్సీ బాయి

2 గ్రామాలలోని 243 మందికి సువార్త. 7 కొత్త నిబంధనలను, 4 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. తమిళనాడు వార్షిక సదస్సులో తమ సాక్ష్యాల ను పంచుకోవడంలో దేవుడు మన సంఘ పెద్దలైన కిషన్ సింగ్ రాజేందర్ కౌర్‌లకు అవకాశం ఇచ్చారు. వేసవి కాలం సెలవుల్లో, ఆల్వార్ హోంకు చెందిన పిల్లలు పరిచర్యలో ఎంతో చురుకుగా పాల్గొన్నారు. దురాత్మల బారి నుండి ప్రేమ్‌జీత్ కౌర్, గురుదీప్ సింగ్‌లకు దైవిక విడుదల.

మన సంఘాలలోని యవనస్థుల అందరూ సాక్ష్య జీవితం జీవిస్తూ, మంచి ఉద్యోగాలు, తగిన జీవిత భాగస్వాములను పొందుటకు. నిషా భర్త మారుమనస్సు పొంది, ఆమెను తిరిగి ఇంటికి తీసుకు వెళ్ళుటకు.

## ఉదయ్‌పూర్

### ఆశిష్ కుమార్ సవితా దేవి

3 గ్రామాలలోని 120 మందికి కొత్తగా సువార్త. క్రీస్తును అంగీకరించిన 8 మంది. 15 కొత్త నిబంధనలను, 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. కోమాలో ఉన్న జీవాకు దైవ స్వస్థత. దేవుడు, దినేష్ శ్యాంలను ప్రభుత్వ ఉద్యోగాలతో ఆశీర్వదించారు.

సంగీత, జూలీలకు దురాత్మలబారి నుండి విడుదల కలుగుటకు . లివర్ సమస్యతో బాధపడుతున్న అనామిక స్వస్థత కొరకు. దుర్వ్యసనాలతో జీవిస్తున్న భిల్లు ప్రజల రక్షణార్థం.

### ఎంఎల్‌ఏ ద్వారా చర్చి మంజూరు

ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లె మిషన్ ఫీల్డ్‌లోని అడపాల మాలపల్లిలో 30 మంది విశ్వాసులు మన ఆరాధనకు హాజరవుతూ ఉంటారు. ఆ గ్రామానికి ఎమ్మెల్యే గారు వస్తున్నారు అనే విషయం తెల ుసుకున్న మన విశ్వాసులు, చర్చి నిర్మాణం కోసం తమకు ప్రభుత్వం స్థలం మంజూరు చేయాలనే అభ్యర్థన ఇవ్వాలనే ప్రేరణ పొందారు. ఎమ్మెల్యే గారు వారి అభ్యర్థనను అంగీకరించి, మన విశ్వాసలకు సంఘం నిమిత్తం 5 సెంట్ల భూమిని మంజూరు చేశారు. ఈ విషయం గురించి తదుపరి ఉత్తర్వులు ఇవ్వమని తహసిల్దార్ గారి కి ఆజ్ఞాపించారు. చర్చి నిర్మాణార్థం తగిన స్థలం గుర్తించబడింది. దేవునికి స్తోత్రం.

**11**
**జూలై**
**సోమవారం**

**పుట్టిన రోజు**
పాల్ సంపత్

## ఉత్తరప్రదేశ్
## రణియ

### మోంగ్‌వాయ్ ఫోం & నిషా ఫోం

ఒక్క గ్రామంలోనే 250 మందికి సువార్త అందించాం. 60 కొత్త నిబంధనలను, ఒక సంపూర్ణ బైబిల్‌ను పంచాం. దురాత్మబారి నుండి గీతకు దైవిక విడుదల.

మన పరిచర్యకు పరిచయమై ఆరాధనకు హాజరవుతున్న వారందరూ క్రీస్తుని బహిరంగంగా అంగీకరించుటకు. ఈ ఫీల్డ్‌లో ఈ నెలలో, 80 మందిని క్రీస్తు చెంతకు చేర్చాలి అనే లక్ష్యం నెరవేరుటకు. 10 ప్రాంతాల్లో నిర్వహించతలపెట్టిన విబిఎస్ కార్యక్రమాల కొరకు, వందలాది మంది చిన్నారుల హృదయంలో వాక్యాన్ని నాటగలుగుటకు. దురాత్ములబారి నుండి దిలీప్, గోంగ ప్రసాద్, గీత, చంద్రప్రభ, కృష్ణాదేవిల విడుదల కొరకు.

## ఘాతంపూర్

### హెలున్ తౌతంగ్ & చింగ్బోయ్

3 గ్రామాలలోని 520 మందికి సువార్త. 25 కొత్త నిబంధనలను, 10 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. క్రీస్తును అంగీకరించిన 20 మంది. పాస్టర్ల గృహ సముదాయాలు నిర్మించడంలో ఎంతో సహకరిస్తున్న సర్పుల్ సంఘ- ఓం ప్రకాష్, షంషేర్‌లు. దురాత్మల బారి నుండి చిల్లీ ప్రాంత విమలకు దైవిక విడుదల. తీవ్రమైన ఎండలు ,క్రైస్తవ వ్యతిరేక శక్తుల నుండి మన మిషనరీలకు దైవ కాపుదల

బాల్మీకి తెగ నుండి ఒక స్థానిక సువార్తికుడు పరిచర్యకు వచ్చుటకు. పాశ్వాన్ తెగ వారి మధ్య పరిచర్య వేగవంతం అవుటకు. మన విశ్వాసులు తమ బంధు మిత్రులలోని అనేకమందిని క్రీస్తు విశ్వాసంలోనికి సంఘంలోనికి తీసుకువచ్చునట్లు. ఈ మధ్యకాలంలో చురుకుగా పని చేస్తున్న క్రైస్తవ వ్యతిరేక శక్తుల నుండి కాపుదల కొరకు. ఘాతంపూర్, బవన్ చర్చిలలో చేతి పంపు నిర్మాణం త్వరగా పూర్తి అవుటకు.

**12**
**జూలై**
**మంగళవారం**

**పుట్టిన రోజు**

జెస్సియ హారిస్, కుప్పుస్వామి. పి.,

బిద్యుత్ కుమార్ సింగ్

# జాతీయ మిషన్ ఇన్‌స్టిట్యూట్

## ఎన్. రాజాదుర్రై & ప్రేమ

ప్రస్తుతం శిక్షణ తీసుకుంటున్న 7 గురు యువ్వనస్థులు. 3 గ్రామాలలో అక్షరాస్యత పరిచర్య జరుగుతున్నది. తీవ్ర వేసవి పరిస్థితులలో మన మిషనరీలకు, శిక్షణార్థులకు దైవ కాపుదల.

వారాంతపు సువార్త పరిచర్య కొరకు దేవుడు నూతన గ్రామాలను తెరుచుటకు. జులై మొదటి వారంలో శిక్షణకై రానున్న క్రొత్త శిక్షణార్థుల కొరకు. ఆతిథ్య ఉపన్యాసకులు తమ తమ సమయాలకు వచ్చి, పాఠ్యాంశాలను తగిన విధంగా పూర్తి చేయగలగుటకు.

# కైంగంజ్

## ఎబినేజర్ జి సామ్ & జెబరాణి

విబిఎస్ వనరుల సంసిద్ధత కొరకు. బిల్‌హౌర్‌లో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి విబిఎస్ శిక్షణకు 50 మంది హాజరు. అందులో ఇద్దరు తమ జీవితాలను దేవుని పరిచర్యకు సమర్పించుకున్నారు. పది సంవత్సరాలుగా ఇబ్బందిపెడుతున్న చర్మ వ్యాధి నుండి శశికి దైవ స్వస్థత.

మన పరిచర్యకు క్రొత్తగా పరిచయమైన రమ, రేణు, రీత అనే పల్ తెగ వ్యక్తుల రక్షణార్థం. సాంఘిక, సామాజిక భయాలు, బాల్య వివాహాలు మొదలైన సాంఘిక దురాచారాలను మన స్ఫూర్తిగా వదిలి, మన పరిచితులు అందరూ క్రీస్తు పాదాల చెంతకు చేరునట్లు. కంపిల్ గ్రామ ఊర్మిళ కుటుంబం, వందన, శారదాలు; భట్‌పుర గ్రామ మాణిక్ చంద్ కుటుంబం, శివం, పృథ్వీ దర్వాజా గ్రామ రోష్ని, చాందిని, మోను కుటుంబాలు, పృథ్వీ దర్వాజా గ్రామ ప్రతాప్, షాను, రోష్ని కుటుంబాల రక్షణార్థం.

# భాగ్యనగర్, దివ్యపుర

## మ్యాథ్యూ & శ్యామల

రెండు గ్రామాల్లోని 300 మందికి సువార్త. 100 కొత్త నిబంధన గ్రంథాలను పంచాం. యాక్సిడెంట్ నుండి మన మిషనరీ కుటుంబానికి దైవ కాపుదల. ప్రాంతీయ స్థాయి విబిఎస్ శిక్షణను నిర్వహించాం. సెగ గడ్డల నుండి దిలీప్ కుమారునికి దైవ స్వస్థత.

దేవుడు, షకీనా నీతూలను బిడ్డలతో ఆశీర్వదించునట్లు. మన చర్చి కాంపౌండ్‌లో అనేకమంది చెత్తాచెదారాన్ని, మద్యం సీసాలను వేస్తూ ఉండగా, చర్చి ప్రహరీ గోడ నిర్మించబడుటకు.

13
జూలై
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**
శ్రీమతి బెనిల్డా దయాసింగ్

# పుఖరాయన్

## శాంతకుమార్ & జిన్ని

3 గ్రామాల్లో నిర్వహించిన ఔట్రీచ్ పరిచర్యల ద్వారా 600 మందికి సువార్త. 450 క్రొత్త నిబంధనలను, 6 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. క్రీస్తును అంగీకరించిన ఒక వ్యక్తి. కల్పి ప్రాంతంలో, అనేక మంది సువార్తకు స్పందిస్తున్నారు. దైవ కృప చేత పిప్రి సంఘ ఆరాధనకు అనేకమంది యువ్వనస్థులు హాజరవుతున్నారు.

మన చిల్డ్రన్ హోంలలో ఉండి చదువుకుంటున్న 110 మంది పిల్లల శారీరక మానసిక ఎదుగుదల కొరకు. క్షేత్ర స్థాయి శిక్షణా కేంద్రం ఆశీర్వాదకరం అవుటకు. విబిఎస్‌ల ద్వారా చిన్నారుల హృదయాలలో నాటబడిన దైవ వాక్యాలు ఫలించుటకు.

# తూండ్ల

## పచియాబాయి పొహ్నా భాయ్ & సవితా బెన్

ఒక గ్రామంలో నిర్వహించిన ఔట్రీచ్ పరిచర్య ద్వారా 50 మందికి సువార్త. కొత్త నిబంధనల ను పంపించాము తన్మయ్,దౌరాసి, నగ్ల గ్రామాలు విశ్వాసుల సాక్ష్య జీవితం కొరకు.

లీలాదేవి, శాంతి దేవి, శ్రీమతి కుటుంబాల రక్షణార్థం. హాల్పుర, నగ్ల కళ్యాణ్, ధరువాసి గ్రామాలలో ఆరాధన కేంద్రాలు క్రమబద్ధీకరించేందుకు. నిర్వహించబోతున్న సువార్త కూడిక, అవుట్‌రీచ్ కార్యక్రమం, ఫాలోఅప్ పరిచర్యల కొరకు.

# బస్తీ

## పుంసోచిన్ లంచింగ్

2 ప్రాంతాల్లో నిర్వహించిన ఔట్రీచ్ పరిచర్యల ద్వారా 140 మందికి సువార్త. 140 క్రొత్త నిబంధనలను, 4 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. సువార్త వ్యతిరేకత, తీవ్ర ఎండల నుండి దైవ కాపుదల. క్రొత్తగా నియమించబడిన సువార్తికులు ప్రతికూల వాతావరణం, పరిస్థితులలో చక్కటి పరిచర్య చేస్తున్నారు.

ఈ ప్రాంతంలోని సువార్తకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలన్నింటినీ మూసివేయడానికి చురుకుగా పనిచేస్తున్న క్రైస్తవ వ్యతిరేకుల మారుమనస్సు కొరకు. నడవలేక, మాట్లాడలేకపోతున్న ముస్కాన్, బేసంబి, వినోద్‌లు; పక్ష వాతం నుండి చుమ్మీలాల్ స్వస్థత కొరకు.

**14**
**జూలై**
**గురువారం**

**పుట్టిన రోజు**

వై. బెన్హర్, శ్రీమతి జికి ఎడ్వర్డ్

## మధ్యప్రదేశ్

## తల్సరి

### మయిల్ సామి యేసు మణి

3 గ్రామాలలో నిర్వహించిన సువార్త కార్యక్రమాల ద్వారా 530 మందికి సువార్త. 6 కొత్త నిబంధనలను, ఒక సంపూర్ణ బైబిల్ను పంచాము. నిర్వహించిన విబిఎస్ కార్యక్రమానికి 82 మంది పిల్లల హాజరు. చిల్లర్ ప్రాంతం సువార్తకు తెరవబడింది.

క్రీస్తును అంగీకరించిన వారు తమ విశ్వాసాన్ని బహిరంగపరచుటకు. నిర్వహించబోతున్న- స్త్రీల కూడిక, యవ్వనస్థుల కూడిక, బైబిల్ పఠన శిక్షణా కూడిక, పెద్దల కూడికలు ఆశీర్వాదకరం అవుటకు.

## మొరేన

### జెబ కుమార్ జయంతి గ్రేస్

56 మందికి సువార్త, ఏడు గ్రామాలలో అవుట్ రీచ్ పరిచర్య. 10 కొత్త నిబంధనలను, 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. క్రీస్తులోని విశ్వాసాన్ని బహిరంగ పరిచిన 6గురు. తీవ్ర గాలివానలకు రేకుల ఇల్లు ఎగిరిపోయినా, మహేష్ కుటుంబానికి దైవ కాపుదల.

క్రీస్తును అంగీకరించిన నావల్ సింగ్ కుటుంబం విశ్వాసంలో తడబడుతూ ఉన్నది, వారి ఆత్మీయ స్థిరత్వం, ఎదుగుదల కొరకు. విబిఎస్ కార్యక్రమాలకు హాజరైన పిల్లలందరూ సండే స్కూలుకు క్రమం తప్పకుండా వచ్చుటకు. ఒక కంపెనీ తరఫున డబ్బులు సేకరించిన మహేష్ ఆ కంపెనీ ఇప్పుడు రాజకీయ కారణాల వలన డబ్బును తిరిగి ఇవ్వలేకపోతున్నది, ఈ సమస్య నుండి మహేష్ విడుదల కొరకు. ఛాతీలో కణితితో బాధపడుతున్న సైమన్ అనే బాలుని స్వస్థత కొరకు.

## నేపానగర్

### జెబరాజ్ బర్దన్ షీబ జాస్మిన్

దైవ కృపతో 8 మంది క్రీస్తు మందలో చేరారు. 4 గ్రామాలలోని 736 మందికి సువార్త. 55 క్రొత్త నిబంధనలను, 2 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. దురాత్మబారి నుండి మండ్లి గ్రామ జామ్భాయ్కు దైవిక విడుదల. పుండ్ల బాధతో నిద్రపోలేక పోయిన సంగీతకు దైవ స్వస్థత.

ఘత్లి గ్రామస్థుడైన ప్యారీ భాయ్కు ఛాతీపై ఉన్న పెద్ద, బాధాకర కణితి స్వస్థత కొరకు. ధరాల్కోట్లోని అనేక ప్రాంతాలలో నిర్వహించబోతున్న పరిచర్య కార్యక్రమాలకు అడ్డంకులు కలిగిస్తూ, ఆపి వేస్తున్న క్రీస్తు వ్యతిరేకుల మారుమనస్సు కొరకు. మన సంఘ పెద్ద సోలార్ భాయ్ ఇంటి వద్ద నిర్వహిస్తున్న కూడికలు అతను మద్యపానానికి తిరిగి మళ్లడంతో ఆపి వేయబడ్డాయి, అతని పునరుజ్జీవం, ప్రార్థనా కూడికల పున్నప్రారంభం కొరకు. బైక్పై వెళుతూ తీవ్రంగా గాయపడిన 70 ఏళ్ల రోజ్డీ గ్రామస్తురాలైన చంద్రి అనే విశ్వాసి స్వస్థత కొరకు.

15 జూలై శుక్రవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి కరోలిన్ రాణి విలియం, జీతేందర్ దిగల్, పడ్వి సోమాలియ మన్సుభాయ్, శ్రీమతి సుగుణ అరుల్ అసిర్, వల్వి నేతాజి దాదు, శ్రీమతి రౌత్ ఆషా కొంకణి సంపత్

## నివాలి

### చెన్న మల్లప్ప & రూప

3 గ్రామాలలోని 263 మందికి కొత్తగా సువార్త. క్రీస్తు మందులో చేరిన ఐదుగురు విశ్వాసులు. 16 కొత్త నిబంధనలను, 4 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 10 గ్రామాలలో విబిఎస్‌ల నిర్వహణ. 2 గ్రామాలలో ఫిల్మ్ పరిచర్య.

గోల్యాపానీ చర్చి నిర్మాణం త్వరగా పూర్తి అవుటకు. మనీషాకు తగిన జీవిత భాగస్వామి లభించుటకు. క్యాన్సర్ నుండి సంగీత స్వస్థత కొరకు. ఆత్మల రక్షణకై సంఘమంతా కలిసి పనిచేయుటకు. మన స్థానిక సువార్తికుడు ఈ గ్రామంలో నివసించుటకు తగిన వసతి లభించుటకు.

## బగ్లి

### విల్సన్ డి & రశ్మిత విల్సన్

6 గ్రామాలకు క్రొత్తగా సువార్త. 236 మంది మొట్టమొదటిసారిగా సువార్త విన్నారు. 24 మంది వ్యక్తులు తమ విశ్వాసాన్ని బహిరంగపరిచారు. 12 కొత్త నిబంధనలను, 8 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. భిల్ గ్రామం సువార్తకై తెరవబడింది. ఆన్‌లైన్ పాస్టర్ వలన విశ్వాసంలో దారి తప్పిన ఆరుగురు విశ్వాసులకు పునరుజ్జీవం.

సువార్త కై ద్వారాలు తెరవబడిన తగడి, సియ్యా గార్డ్ అనే భిల్ గ్రామాలు- విద్యుత్తు, కనీస నీటి అవసరాలు సైతం లేక, దురాత్మల బారిన పడి, చెడు వ్యసనాలలో జీవిస్తూ, అనేకమంది వికలాంగులతో నిస్సహాయ పరిస్థితుల్లో జీవిస్తున్న వీరి కొరకు ప్రార్థించండి. కుష్ఠ వ్యాధితో బాధపడుతున్న ఎమ్ముభాయ్, నరాల సమస్యతో బాధపడుతున్న రమాబాయి, నడవలేక- మాట్లాడలేకపోతున్న పైరస్ అనే చిన్నారి బాలుని స్వస్థతల కొరకు.

16
జూలై
శనివారం

**పుట్టిన రోజు**

శ్రీమతి వినోదిని జాన్సన్, బర్నబాస్, సునంద బెల్లి

# ఖర్గోన్

## ఇస్సాక్ & సీత

ఔట్రీచ్ పరిచర్య ద్వారా 29 గ్రామాలలో 714 మంది మొట్టమొదటిసారిగా సువార్త విన్నారు. మానసికరుగ్మత వలన వ్యక్తులపై రాళ్ళు విసురుతూ, దొంగతనాలు చేస్తూ జీవించిన 28 ఏళ్ల పట్కియ అనే మహిళకు దైవ స్వస్థత. సువార్త వ్యతిరేకుల హస్తాల నుండి మన స్థానిక సువార్తకుని కుటుంబానికి దైవ కాపుదల.

దినేష్‌కు ఉన్న కుష్టు వ్యాధి కారణంగా, ఐదుగురు పిల్లలతో అతడిని విడిచి వెళ్ళిన భార్య, అయితే అతను స్వస్థత పొందుతూ ఉన్నాడు. తుంటి వద్ద కాలిన గాయాలతో బాధపడుతున్న కమల. మానసిక ఒత్తిడి నుండి మన స్థానిక సువార్తికుని భార్య గాయత్రి స్వస్థత కొరకు.

# చిరియ

## ఎగల్రైవన్ జేమ్స్ & బెరిల్

ఔట్రీచ్ పరిచర్య ద్వారా 24 గ్రామాలలోని 307 మందికి సువార్త. కాళ్ళు చేతులు వాపులు నుండి సామల్ కోట గ్రామ లలితాబెన్‌కు దైవ స్వస్థత. అనారోగ్యం కారణంగా మూడు రోజుల పాటు ఆహార పానీయాలు తీసుకోని మాల్‌సింగ్ యొక్క ఆవు విశ్వాసులు ప్రార్థించగా, స్వస్థత పొంది ఆహారం తీసుకున్నది. విశ్వాసులు ప్రార్థనతో బలిరామ్‌కు క్యాన్సర్ నుండి దైవ స్వస్థత.

సువార్త వ్యతిరేకుల నుండి మన స్థానిక సువార్తికునికి దైవ కాపుదల. యవ్వన విశ్వాసులందరికీ దైవభక్తి గల జీవిత భాగస్వాములు దొరుకుటకు. సన్నూకు వినికిడి తిరిగి వచ్చుటకు. టిబి నుండి పట్టాన్ స్వస్థత కొరకు.

## ప్రార్థన ద్వారా స్వస్థత పొందిన ఆవు

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నేపా నగర్ మిషన్ ఫీల్డ్‌లోని పాలంపూర్ గ్రామానికి చెందిన మన విశ్వాసి సోనామాయికి ఒక ఆవు ఉన్నది. 2022 మే 18 న, ఆ ఆవు గడ్డితో పాటు ఏవో తినకూడని ఆకులు అలమలు తిని ఉండి ఉంటుంది. తత్ఫలితంగా ఆవు పొట్ట ఉబ్బిపోయి, వాంతులు, విరోచనాలు అయ్యాయి. ఈ విషయాన్ని గ్రహించిన సోనామాయి, ఆ ఆవుకు నూనె రాసి ప్రార్థన చేసింది. ఆ రోజు ఆమె పుల్సర్ గ్రామంలోని ప్రత్యేక ఉపవాస కూడిక కూడా హాజరయ్యింది. మన మిషనరీలు, విశ్వాసులు కూడా ఆ ఆవు కొరకు ప్రార్థించారు. ఆ రోజు సాయంత్రం ఇంటికి వచ్చిచూడగా, ఆ ఆవు స్వస్థత పొంది, గడ్డి మేయడం ప్రారంభించింది. హల్లెలూయా!

17
జూలై
ఆదివారం

**పుట్టిన రోజు**

దేవదాస్. యస్, కుమార్. జి., అగస్టీన్ బిజి

# జార్ఖండ్
## నోనీహత్

### యల్. బైత్, యం. బెన్హర్

క్రీస్తును అంగీకరించిన 17మంది . 7 గ్రామాలకు సువార్త. కుటికీ ఆరోగ్య శిబిరంలో అనేకమంది స్వస్థత పొందారు. మరణశయ్యపై నుండి సుస్కుర్మణీకి దైవ స్వస్థత, కుటుంబసమేతంగా ఆమె క్రీస్తును అంగీకరించింది. పక్షవాతపోటు నుండి పొరి మళ సోరెన్‌కు స్వస్థత.

మానసికరుగ్మతల నుండి జెర్దహ గ్రామ కిస్కుబుద్ధి లాల్ సోరెన్, రూబీలాల్ కిస్కూల స్వస్థతల కొరకు. మద్యపాన బానిసత్వం నుండి బొక్కో గ్రామ డానియేల్ కిస్కు విడుదల కొరకు. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న పింకీ, మ-యకు మారండి, ధొన్మని తుడు, రస్మని తుడుల స్వస్థతల కొరకు. దేవుడు, ఈ కొత్త ఫీల్డ్‌లో మన మిషనరీ బెన్హర్‌ను బలంగా వాడుకొనుటకు.

# భద్రియ

### ఆగస్టీన్ బిజీ & మన్నా రాజ విద్య

పంచాయతీ ఎన్నికలలో నిల్చుని గెలుపొందడంలో సలోమీ మాల్టోకు దైవ కృప. దైవ సహాయంతో పంచాయతీ ముఖ్య నాయకునిగా క్విలోక్ గ్రామ డానియల్ మాల్టోకు విజయం. పంచాయతీ సభ్యులు, గ్రామ పంచాయతీ పెద్దలు, వార్డు సభ్యులు, జిల్లా సభ్యులుగా ధైర్యంగా ఎన్నికలలో నిలబడుతున్న అనేకమంది మాల్టోలు.

చర్చి నిర్మాణం త్వరగా పూర్తి అవుటకు. మన పరిచర్యకు అవరోధాల కలిగిస్తున్న ఈ గ్రామ పెద్దలైనా సిమ్రా గురు, సునీలాల్, మిథిలేష్‌ల మారుమనస్సు కొరకు. వలస వెళ్లి తిరిగి వస్తున్న విశ్వాసులకు తమ తమ ప్రాంతాలలో తగిన జీవనోపాధి లభించుటకు. పక్షవాతంతో బాధపడుతున్న బెంజిమెన్; మూర్ఛవ్యాధితో బాధపడుతున్న సుమన్, గలేబు; మూడు సంవత్సరాలుగా మంచానపడి ఉన్న చిన్నారి మైసా పహారియాల స్వస్థత కొరకు

**18**
**జూలై**
**సోమవారం**

**పుట్టిన రోజు**
బెన్వర్, అమిర్‌కాంత దిగల్,
అరుల్‌రాజ్ ఎబినేజర్. డి., ఎ. శ్యాం పాల్

# పత్నా

## కెన్నెడీ సింగ్ & లింతోయ్ బి

క్రీస్తును అంగీకరించిన 7 గురు. 6 గ్రామాల్లోని 3,000 సువార్త 1500 కరపత్రికలు, 4 బైబిళ్ళను పంచాము. గ్రామ 'ముఖియ' ఎన్నికలలో గెలిచిన చుచి సంఘ మండల్ కిస్కు.

కాలాదహార్, లఖన్‌పూర్‌లలో సువార్త నిషేధించబడింది. బినోత్ కిస్కు, శామ్యూల్ మరాండీలను దేవుడు బిడ్డలతో ఆశీర్వదించారు. మన పరిచర్యకు ఇబ్బందులు కలుగజేస్తున్న దినేష్ కర్మాకర్. కొకారో, రంగ, రఘు-ంమర్, సిమల్ దీప్ గ్రామాలలో చర్చిలను నిర్మించగలగుటకు. మానసిక రుగ్మత నుండి మహిమకు, మూర్ఛవ్యాధి నుండి సమర్ టుడుకి, క్యాన్సర్ వ్యాధి నుండి మార్టినా టుడుకు, కిడ్నీ సమస్య నుండి మాన్యు-యేల్ అమండాకు, పక్షవాతం నుండి రమ్ము ముర్ముల స్వస్థతల స్వస్థత కొరకు.

# యెహోవా యీరే బాలుర హాస్టల్

## సోన్ను సింగ్సన్ & తింగ్ నైనింగ్ సింగ్సన్

12వ తరగతి పరీక్షల సమయంలో ఫిట్స్ వ్యాధితో బాధపడిన చార్లెస్ సుర్జ కుమార్, దైవకృపతో స్వస్థత పొంది తిరిగి పరీక్షలు వ్రాయగలిగాడు. మన హాస్టల్ వంటలక్క బసంతికి సుఖప్రసవం, అయితే అనారోగ్యంగా ఉన్న ఆ శిశువును ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో పెట్టారు.

రానున్న వర్షాకాలంలో- తీవ్ర గాలివానలు, ఉరుములు, పిడుగులు, కరెంట్ కోతలు నుండి మన హాస్టల్ భవనం, సిబ్బందికి దైవ కాపుదల కొరకు. మార్కెట్ నుండి ఇంటికి తిరిగి వస్తుండగా యాక్సిడెంట్‌కి పాలైన మన హాస్టల్‌కు చెందిన సోనియా చందు స్వస్థత కొరకు.

**19 జూలై మంగళవారం**

## లిట్టిపద

### ఎబినేజర్ సామ్యూల్ & మాబెల్ ఫ్లోరెన్స్

13 గ్రామాలలోని 500 మందికి కొత్తగా సువార్త క్రీస్తును అంగీకరించిన ముగ్గురు. మోతిలాల్ టుడు కుటుంబసమేతంగా ఆరాధనకు వస్తున్నారు, క్రీస్తును బహిరంగంగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నారు.

బతారియలో ప్రారంభమైన చర్చి నిర్మాణం. తీవ్రమైన కిడ్నీ సమస్యతో బాధపడుతున్న స్థానిక సువార్తికుని భార్యకు తరచుగా రక్త మార్పిడి అవసరం అవుతూ ఉన్నది. దురాత్మబారి నుండి లిప్స మొహాలి కుటుంబ విడుదల కొరకు.

## పశ్చిమ బెంగాల్

## రాణిగంజ్

### ధృబరాజ్ బేబర్త & పుష్పాంజలి

17 గ్రామాలలోని 830 మందికి సువార్త. క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. ఎటువంటి అవరోధాలు లేకుండా 2 గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శన. దేవుడు, సాగర్ దిఘి గ్రామాన్ని సువార్తకై తెరిచారు. 2 చర్చిలలో ప్లాస్టరింగ్ పని పూర్తి అయ్యింది.

ఝుజుబిత ప్రాంతం సువార్తకై తెరవబడుటకు. విశ్వాసంలో జారిపోతున్న వారి పునరుజ్జీవం కొరకు. ఆత్మరక్షణా కార్యక్రమాలలో విశ్వాసులు చురుకుగా పాల్గొనుటకు. క్రీస్తును బహిరంగంగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న వారి కొరకు.

## బాలూర్ ఘాట్

### హర మోహన్ & సుసమ

క్రీస్తును అంగీకరించిన 8 మంది, 40 గ్రామాలలో సువార్త పరిచర్య, 5 ప్రాంతాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శన జరిగింది. రెండు కొత్త నిబంధనలను రెండు సంపూర్ణ బైబిళ్ళను పంచాము. జీవితంపై భయం కలిగివున్న ఝుబుర్పి గ్రామ ఆనంద్‌కు, దాసోల్ గ్రామ శ్రీమతికి దైవ అభయం. ఆదివారపు ఆరాధన ఉపయోగిస్తున్న తాత్కాలిక షెడ్డుపై పెద్ద చెట్టు విరిగిపడింది, మన విశ్వాసులకు దైవ కాపుదల.

ఈ ప్రాంత పరిచర్యకు తగిన వాలంటీర్ల నియామకం జరుగుటకు. నిర్వహించబోతున్న-యవ్వనస్థుల కూడిక, విబిఎస్ కార్యక్రమాలు, సామూహిక ఔట్రీచ్ పరిచర్య, ఫిల్మ్ కార్యక్రమాలు ఆశీర్వాదకరం అవుటకు. మన మిషనరీలు లక్ష్యంగా పెట్టుకున్న 19 గ్రామాలు సువార్తకై తెరవబడుటకు.

**20 జూలై బుధవారం**

ఉపవాస ప్రార్థన దినం

## పుట్టిన రోజు

శ్రీమతి రెజిని థామస్, తోచ్చియో షిమ్రా, అలెక్స్ ప్రభు, కె. రమేష్ బాబు, బాబుజి ముర్ము

# పకువాహత్

## రామకృష్ణ & అంజలి

7 గ్రామాలలో 500 మందికి సువార్త. 10 క్రొత్త నిబంధనలను, 4 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. నీమ్ దంగ విశ్వాసులు శ్రమల గుండా వెళ్తున్నా, ఆరాధనకు ధైర్యంగా హాజరవుతున్నారు. బాధాకరమైన పరిస్థితుల గుండా వెళుతున్నా, క్రీస్తు విశ్వాసంలో ధృడంగా నిలబడుతున్న వకీల్ హెబ్రోన్, సఫల్ హెబ్రోన్‌లు.

ప్రవచనాల పేరుతో మన విశ్వాసాలను తప్పుదోవపట్టిస్తున్న మంగల్ హెబ్రెవాన్, పల్టన్ హస్డక్ లు. సాల్‌బోని సంఘ బాట సమస్య శాంతియుతంగా పరిష్కారం అవుటకు. చుర్కి తుడు, గణేష్ ముర్ము, సిరన్జిత్ సోరెన్, సునీల్ హస్డక్ కుటుంబాల పునరుజ్జీవం కొరకు.

# ఛత్తీస్‌ఘడ్ బందే

## బాబుజీ ముర్ము & వయొలెట్ హన్సడ

ఒక గ్రామానికి చెందిన 380 మందికి సువార్త. 10 కొత్త నిబంధనలను పంచాము. దురాత్మబారి నుండి దాలాభాయ్‌కు, పీడకలల నుండి డేవిడ్ టిర్కికి విడుదల. చేతి నొప్పి, వాపులనుండి సుసమ ఎక్కాకు స్వస్థత.

హెత్తెర్మాస్ చర్చి నిర్మాణం పూర్తి అవుటకు. యవ్వన విశ్వాసులకు తగిన జీవిత భాగస్వాములు లభించుటకు. మన పరిచర్యకు స్థానిక సువార్తికుడు సహాయకరంగా ఉండుటకు.

## విరిగిన వెన్నెముకకు స్వస్థత

పంజాబ్‌లోని మొగ మిషన్ ఫీల్డ్‌కు చెందిన జగదీప్ సింగ్ రెండవ అంతస్తుపై నుండి కింద పడ్డాడు. దానితో అతని వెన్నెముక దెబ్బతిన్నదని డాక్టర్లు ఆ వెన్నెముకకు శస్త్రచికిత్స అవసరమని అతనికి తెలియజేశారు. ఇరుగుపొరుగు వారు అతని భార్యకు మన మిషనరీల గురించి తెలియజేశారు. మన మిషనరీల ద్వారా ప్రార్థన చేయించుకున్న తరువాత జగదీప్ సింగ్‌కు స్వస్థత చేకూరింది. ఇప్పుడు వారు, దైవ కార్యానికి సాక్షులుగా నిలబడ్డారు. దేవునికి స్తోత్రం.

**21**
**జూలై**
**గురువారం**

**పుట్టిన రోజు**

పాన్‌మలర్ జ్ఞానశాంతి, పాల్‌రాజ్

## చంపా

### వినోద్ కుమార్ సింగ్ & పార్వతి మణి సింగ్

150 మందికి కొత్తగా సువార్త. క్రీస్తును అంగీకరించిన 6 గురు. 5 కొత్త నిబంధనలను, 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. పక్షవాతం నుండి దైవ స్వస్థత అనుభవించి షాహిమ్. దైవకృపతో అనారోగ్యం నుండి స్వస్థత పొందిన అజయ్ మల్హోత్ర, రాకా మల్హోత్రాలు ఆదివారం నాడు తమ వ్యాపారాలను కట్టివేసి, తమ గృహాలను ఆరాధన కై తెరిచారు.

సమాజ కుటుంబ పరిస్థితులకు తలవంచి ఆరాధనకు గైర్హాజరు అవుతూ, క్రీస్తుని బహిరంగంగా అంగీకరించకుండా ఉంటున్న బూంద్‌రాం, పునీరాంలు. సత్నామి, జాంగిర్, యాదవ, పటేల్ ప్రజా సమూహాల మధ్య పరిచర్యా సబ్ సెంటర్‌ను నిర్వహించుటకు ఒక మంచి గృహం అవసరం. గత 5 సంవత్సరాల ుగా దురాత్మల బంధకాలలో ఉన్న రత్ని, అగ్నిల విడుదల కొరకు. స్పీచ్ థెరపీ తీసుకుంటూ, మానసిక ఎదుగుదల కోరుతున్న మన మిషనరీ చిన్న కుమారుడైన  షిఫా.

## కాపాడిన విశ్వాసం

మహారాష్ట్రలోని సుర్గాణ మిషన్ ఫీల్డ్‌లోని సోన్‌గిర్ గ్రామంలో నివసించే మన విశ్వాసి మీనాక్షి బెన్, ఐదు నెలలుగా కాళ్ల వాపుతో బాధపడుతూ ఉంది. ఆమె కూర్చోలేని, నడవలేని పరిస్థితిలో ఉంటూ ఉండేది. స్వస్థత కొరకు ఆమె అనేక హాస్పిటల్స్ చుట్టూ తిరిగి, చాలా ధనాన్ని వెచ్చించింది. గ్రామ-స్థులందరూ స్వస్థత కొరకు అనేక సూచనలు చేశారు. అయితే, ఆమె "వీటన్నిటికంటే నా యేసు గొప్పవాడు" అని వారికి తెలియజేసి, క్రీస్తునందు విశ్వాసముంచింది. తన విశ్వాసం ద్వారా స్వస్థత పొందింది. ఆమె కృతజ్ఞతాపూర్వక స్తుతి కూడిక నిర్వహించి, గ్రామస్థులందరికీ తన సాక్ష్యాన్ని చాటి చెప్పింది. ఈ కార్యక్రమానికి 100 మంది హాజరయ్యి సువార్త విన్నారు.

## 22 జూలై శుక్రవారం

**పుట్టిన రోజు**

ధర్మరాజ్.ఆర్.ఆర్., ఎబినేజర్ శామ్యుల్. ఎ.

# ఒడిషా

## రిమూలి

### శంకర్ & జెలిన్

15 గ్రామాలకు క్రొత్తగా సువార్త, సుమారుగా 600 మంది సువార్త విన్నారు. క్రీస్తును అంగీకరించిన ఇద్దరు. 40 కొత్త నిబంధనలను, 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 7 క్రొత్త గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శన. దైవకృపతో, వాకబు చేయుడానికి వచ్చిన అధికారుల నుండి పరిచర్యకు సహాయ సహకారాల హామీ పొందిన మన విశ్వాసులు. కొంకన గ్రామంలో అనేక వ్యతిరేకతల మధ్య క్రీస్తును బహిరంగంగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న 8 కుటుంబాల వారు. దురాత్మలు అనేక అనారోగ్యాల బారిన పడి జీవన పోరాటం చేస్తున్న లింపు ముండా, సువార్త విని, ఆరాధనకు వస్తూ స్వస్థత పొందాడు, తద్వారా అతని ఇల్లు ఆరాధనా కేంద్రం అయ్యింది.

కొంకన, కమాల్‌పూర్, జోడి పద, సన్నెయాన్ దగ్, గ్రామాలలోని సువార్త వ్యతిరేకుల మారుమనస్సు కొరకు. మత్తిసహీ మద్యపాన బానిసత్వ విడుదల కొరకు. అనేక గర్భస్రావాలైన గుల్లి, మత్తి సహీలు తిరిగి గర్భం దాల్చుటకు. అవినాష్, ఆశమోతీలలు విశ్వాసంలో దృఢంగా నిలబడుటకు. జమాత్ చర్చి మరమ్మత్తుల కొరకు. బ్రమండి, అర్సల గ్రామాలలో తాత్కాలిక చర్చిలు నిర్మించగలగుటకు.

# గుజరాత్

## మోస్ద

### పాల్‌రాజ్ కోయిల్ పుష్పం

మూడు గ్రామాల్లోని 170 మందికి సువార్త సంపూర్ణ బైబిళ్ళను పంచాము. విబిఎస్ కార్యక్రమానికి 120 మంది చిన్నారుల హాజరు. ట్రాక్టర్ బోల్తా ప్రమాదం నుండి తాకెవాడ ఫీల్డ్‌లోని అభయ్‌సింగ్‌కు దైవ కాపుదల.

పంగం గ్రామం సువార్త కై తెరవబడుటకు. మంచానపడి ఉన్న సుమి అనే వృద్ధ విశ్వాసి కొరకు. నోటి క్యాన్సర్ నుండి తేదీయా భాయ్ అనే సకాది గ్రామస్థుని స్వస్థత కొరకు.

## 23 జూలై
**శనివారం**

**పుట్టిన రోజు**
థామస్ సోరెన్

## చోరంబ

### రమేష్ జి & క్రిస్టియన్ రేచల్

ఒక గ్రామంలోని 200 మందికి సువార్త. 6 కొత్త నిబంధనలను పంచాము. తన తండ్రి మృతి చెందడంతో, బాధపడుతూ, దురాత్మ బారినపడి సమాధులలో తిరుగుతూ ఉన్న యూసఫ్ కు దైవ స్వస్థత. ముక్కు నుండి చీము నెత్తురు కారుతున్న సరితకు దైవ స్వస్థత.

కన్వవ్ సంఘ యువనస్థులు ,ఆరాధనకు క్రమంగా హాజరవుతూ దేవుని పరిచర్యలో విరివిగా వాడబడుటకు. వివాహానికి ముందు మిషనరీయైన ఇమ్మానుయేలు, వివాహానంతరం తన భార్యతో కలిసి పరిచర్య చేయుటకు.

## దాద్రా నగర్ హవేలీ

## సిల్వాస్సా

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

డిస్కాడిలో యువ్వనస్తుల కూడిక నిర్వహణ. ఫలితంగా- తన జీవితాన్ని పరిచర్య సమర్పించుకున్న ఒక యువ్వనస్థుడు, సండే స్కూలు నడిపించడానికి ముందుకు వచ్చిన ముగ్గురు. రెండు సంవత్సరాలుగా నడవలేకపోతున్న లసియాభాయ్, దైవకృపతో నడవగలగుతున్నాడు. క్రీస్తును తమ సొంత రక్షకునిగా అంగీకరించిన 4 కుటుంబాల వారు. చికలి చర్చి నిర్మాణం ఎటువంటి అవరోధాలు లేకుండా కొనసాగుతూ ఉంది. రణధ హాస్టల్లో చేరిన 41 మంది విద్యార్థులు.

నోటి క్యాన్సర్ నుండి ముల్జీభాయ్‌కు, నాలుగు క్యాన్సర్ నుండి ప్రభువభాయ్, బాబుభాయ్‌లకు, పక్షవాతం నుండి వన్నుబెన్,ఈశ్వర్ భాయ్, భాఘీబెన్, ఝినుభాయ్, ఝినుభాయ్‌ల స్వస్థత కొరకు. లలిత బెన్, శాంతి బెన్, నైన బెన్, భారతి బెన్‌లకు బిడ్డలు కలుగుటకు.

## ముక్కులో నుండి ఇనప గుండు వెలికితీత

కర్ణాటకలోని సిగ్గును మిషన్ ఫీల్డ్‌కు చెందిన సచిన్ అనే 10 ఏళ్ల బాలుడు ఆడుకుంటూ ఉండగా ముక్కులోనికి ఇనప గుండు వెళ్ళిపోయింది. అప్పుడు ఆ బాలుని ఒక డాక్టరు వద్దకు తీసుకువెళ్ళగా ఆ ఇనవ గుండును వెలికితీయడం కష్టమని, శస్త్రచికిత్స అవసరమని తెలియజేశాడు. దానితో ఆ బాలుని తల్లిదండ్రులు ఆ బాలుని ప్రార్థనకై సంఘానికి తీసుకువచ్చి ప్రార్థింపజేసి మరొక డాక్టర్ వద్దకు తీసుకువెళ్లారు. దైవకృపతో, ఈసారి ఇనుప గుండు సులువుగా బయటకు వచ్చేసింది. బాలుడు క్షేమంగా ఉన్నాడు. దేవునికి స్తోత్రం.

**24**
**జూలై**
**ఆదివారం**

**పుట్టిన రోజు**
ఆల్బర్ట్ శామ్యూల్, టి. సతీష్

# మహారాష్ట్ర

## ఆళ్లపల్లి

### కుల్దీప్ సింగ్ & గుర్ ప్రీత్ కౌర్

5 రోజుల పాటు, మూడు గ్రామాల్లో నిర్వహించిన నాటక కార్యక్రమాల ద్వారా 3045 మందికి సువార్త. 51 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య. 19 క్రొత్త నిబంధనలను, 4 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. తీవ్ర కడుపు నొప్పి నుండి చందర్ కళకు స్వస్థత. తమ ఇంటిలో, దురాత్మల క్రియల నుండి విడుదల పొంది, శాంతి పొందిన వాంకర్ కుటుంబం.

కొత్తగా ఆరాధనకు హాజరవుతున్న కుటుంబాల వారి ఆత్మీయ ఎదుగుదల, వారందరూ క్రీస్తుని బహిరంగంగా అంగీకరించుటకు. నడవలేక, మాట్లాడలేకపోతున్న అర్పన్ అనే చిన్నారి బాలునికి దైవ స్పర్శ అవసరత. మానసికరుగ్మత నుండి దివాకర్ చౌదరి సైలు మాధవిలకు సికిల్ సెల్ రక్తహీనత నుండి- అంకుష్ హిచామి, డింపుల్ హిచామి, సాన్య మిశ్రమ్‌ల స్వస్థతల కొరకు.

## ఖండ్‌భర

### బాలాజీ నేతాళం & జగదీశ్వరి

3 గ్రామాలలోని 700 మందికి సువార్త. 30 కొత్త నిబంధనలను, 2 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. 10 గ్రామాలకు ఫాలో అప్ పరిచర్య. విబిఎస్ కార్యక్రమానికి హాజరైన 40 మంది చిన్నారులు. ఖండ్‌భరలోని పల్సకు హర్ష అనే హెడ్ నర్స్ ట్రాన్స్‌ఫర్‌కు దైవసహా-యం.

బీజాగావ్ గ్రామ రూపాలీ కుటుంబ రక్షణార్థం, వారి ఇంట్లో క్రమంగా ప్రార్థనా కూడికలు నిర్వహించుటకు ద్వారాలు తెరవబడుటకు. వేలాపావ్ల, కాలింబ, కేర్వి గ్రామాలు సువార్తకై తెరవబడుటకు. నవ్లి, కోల్విహీర్, బోడ సంఘాలు మన పరిచర్యను విడిచి ఉండగా, వాటి పునరేకీకరణ కొరకు. మొగి భర్త ఆమెతో తిరిగి ఐక్యపరచబడుటకు.

**25**
**జూలై**
**సోమవారం**

**పుట్టిన రోజు**

శ్రీమతి మరగతమణి రూబెన్,
డి. మనిమరన్, యం. అనంతన్

## డిన్డోరి

### ఆలెక్స్ ప్రభు & ప్రియ

మొరెన్‌పదలో అనేక అవరోధాల మధ్య ఉపవాస ప్రార్థన నిర్వహించాం. ఎటువంటి అవరోధాలు లేకుండా, క్రైస్తవ వివాహ పద్ధతిలో ఏకమైన అన్న- ప్రియాంక దంపతులు. ఆశలు వదిలి వేసుకోమని డాక్టర్లు చెప్పిన శంకర్‌కు దైవ స్వస్థత. దైవకృపతో రేషన్ షాపు పని తిరిగి పొందిన రాజేంద్ర మాలుసారే. విడాకులకు దరఖాస్తు చేసుకున్న రాజు - సునీతల జీవితాలలో దేవుడు శాంతి సమాధానాలు నెలకొల్పారు. దేవుని ద్వారా వివాహం విషయంలో స్పష్టమైన ఆలోచన పొందిన సోనాలి, పెళ్లి చేసుకుని, ప్రసవానికి సిద్ధంగా ఉంది. తన వట్టిపోయిన ఆవు కొరకు మీనా ప్రార్థించగా, దేవుడు ఆ ఆవును గర్భంతో ఆశీర్వదించారు. బలహీన కాళ్లతో, నడవలేక ఆరాధనకు హాజరైన అనన్య కాళ్ళను దేవుడు బలపరిచారు. అనేక వ్యతిరేకతల మధ్య ఈస్టర్ ఆరాధనకు హాజరైన మీనా - దైవ వాక్యంతో బలపడింది. అయితే, ఇంటికి వెళ్ళేటప్పటికి ఆమె బైబిల్, పాటల పుస్తకాలు చింపి వీధిలో వేయబడ్డాయి, ఇంటి తలుపులు ఆమెకై మూయబడ్డాయి. రెండుసార్లు మృత దూడలకు జన్మనిచ్చిన శాంతాబాయి ఆవు కొరకు. పక్షవాతం నుండి తొండేభవికి, గర్భాశయ నీటి తిత్తుల నుండి లక్ష్మీబాయికి, రాత్రిపూట ఫిట్స్‌తో బాధపడుతున్న రాజుకు స్వస్థతలు కలుగుటకు. మద్యపాన బానిసత్వం నుండి సుభాష్, మనోహర్ గాంధీలాల్ విడుదల కొరకు.

## క్లిష్టతర కాన్పులో దైవ కాపుదల

పశ్చిమ బెంగాలులోని బాలూర్‌ఘాట్ మిషన్ ఫీల్డ్ లోని బసంతి అనే మన విశ్వాసి 7 నెలల గర్భిణిగా ఉన్నది. అనుకోకుండా ఆమెకు తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో ఆమెను ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరిగింది. అక్కడి డాక్టర్లు శిశువులో ఎటువంటి చలనం లేదని చెప్పి, ఆమెను క్లిష్టతర వార్డులోనికి పంపించారు. విశ్వాసులు అందరూ బసంతి కొరకు భారంగా ప్రార్థించారు. ఆ మరుసటి దినాన, బసంతి సాధారణ ప్రసవంలో, అకాల నెలల బిడ్డను కన్నది. 5 రోజుల తర్వాత ఆమెను ఇంటికి పంపించడం జరిగింది. ఇప్పుడు తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారు.

**26**
**జూలై**
**మంగళవారం**

**పుట్టిన రోజు**

జి. కంగ్లే, శ్రీమతి సుహి మలర్ విను

# ఖాందేశీ రీజియన్

## విను & సుబిల

50 గ్రామాలలోని 8979 మందికి సువార్త. 120 గ్రామాలలో ఫాలో పరిచర్య. 419 కొత్త నిబంధనలను 28 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 59 మంది క్రీస్తును అంగీకరించారు. రెండు కొత్త ఆరాధన బృందాల ఏర్పాటు. దైవకృపతో అనేక సంవత్సరాల తర్వాత విశ్వాసుల ఉజ్జీవ కూడికలను ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించాం. దైవ స్పర్శతో, పునీభాయ్ కడుపులోని కణితి మాయమైంది.

క్రీస్తు విశ్వాసం కారణంగా గ్రామంలో అనేక వ్యతిరేకతలు ఎదుర్కొంటున్న సగ్బర గ్రామ విశ్వాసులు. 7 మిషనరీ పొలాలలో మిషనరీలు లేరు, కోత పనివారికై కోత యజమానుని వేడుకొనండి. నిర్మాణ దశలో ఉన్న– 7 చర్చిలు, నన్ దర్బార్ బాలికల హాస్టల్, తలోద బాలికల హాస్టల్, సిబ్బంది, అతిధుల– గదుల నిర్మాణాల కొరకు. ఢడ్‌గావ్ ఫీల్డ్‌లోని– ఖాడాకియ, హజత్ ఖేడి గ్రామాలలో, నెర్ ఫీల్డ్‌లోని కలంబూర్‌లో, మోగి ఫీల్డ్‌లోని భర్కుండ్‌లలో చర్చిల నిర్మాణం ప్రారంభించ గలుగుటకు. కిడ్నీలో రాయి నుండి ఓషా భాయ్‌కి, చెవిటి -మూగవాడైన సురాజ్ అనే బాలునికి స్వస్థతలు కలుగుటకు. కునియ దాదా, నందు భాయ్‌లకు బిడ్డలు కలుగుటకు. పంకుకు తగిన జీవిత భాగస్వామి దొరుకుటకు.

# తలసరి

## మయిల్ సామి యేసు మణి

3 గ్రామాలలోని 530 మందికి సువార్త. 6 కొత్త నిబంధనలను, 1 సంపూర్ణ బైబిల్‌ను పంచాం. విబిఎస్ కార్యక్రమానికి 82 చిన్నారుల హాజరు. చిల్లర్ ప్రాంతం సువార్తకై తెరవబడుటకు. సువార్తకు స్పందిస్తున్న నాలుగు కుటుంబాల వారు.

సువార్తకు స్పందిస్తున్న వారు క్రీస్తును అంగీకరించుటకు. నిర్వహించబోతున్న– యవనస్థుల శిక్షణా కార్యక్రమం, పెద్దల శిక్షణా కార్యక్రమం, బైబిల్ పఠన కార్యక్రమాలు ఆశీర్వాదకరం అవుటకు.

27 జూలై
బుధవారం
ఉపవాస ప్రార్థన దినం

# బరోది

## ఓంప్రకాష్ & సప్న

5 క్రొత్త గ్రామాలలో 697 మందికి సువార్త. 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 13 గ్రామాలలో నిర్వహించిన విబియస్ కార్యక్రమాలలో 397 మంది పిల్లలు పాల్గొన్నారు. నిర్వహించిన 2 పిల్లల మేళాలలో 150 మంది పాల్గొన్నారు. కొండ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న రుషి భాయి- పొలం దున్నుతున్న సమయంలో కొండ పాటులో ట్రాక్టర్ బోల్తా వలనైన యాక్సిడెంట్ నుండి దైవ కాపుదల.

కడుపులో కణితి నుండి రాకేష్‌కు, నోటి క్యాన్సర్ నుండి మున్నాభాయ్‌కు, టిబి నుండి సంజ-య్ భాయ్‌కు, మానసికరుగ్మత నుండి బూబీ బాయికి గర్భాశయ సమస్య నుండి రంజనీల స్వస్థతల కొరకు.

# సుర్గాణ

## విజయ్ బాబు & దేవ కిరుబాయి

10 గ్రామాల సువార్తీకరణ ద్వారా 450 మందికి సువార్త. 15 కొత్త నిబంధనలను, 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. 14 గ్రామాలకు ఔట్రీచ్ పరిచర్య. వెనుదిరిగిన 6 విశ్వాస కుటుంబాల పునరుజ్జీవం. అనేక మంది మంత్రగాళ్ళను సందర్శించిన తగ్గని లతాబెన్ కడుపునొప్పి, ఇతర అనారోగ్య సమస్యలు, మన విశ్వాసి సువార్త అందించి ప్రార్థించడంతో తగ్గిపో-యాయి, దానితో ఆమె క్రీస్తును విశ్వసించి తన ఇంటి వద్ద రాత్రి కూడిక నిర్వహించగా, 60 మంది హాజరయ్యి సువార్త విన్నారు. బహు ప్రార్థనల అనంతరం వనితబెన్‌ను దేవుడు ఒక మగబిడ్డతో ఆశీర్వదించారు.

లుకోడర్మా అనే చర్మ వ్యాధితో బాధపడుతున్న- అంధులైన కృష్ణా బాయి, హీరూబెన్‌లు. బలహీన పాదాలు గల సునీల్ అనే చిన్నారి బాలుడు నడవ గలుగుటకు. మన విశ్వాసులను కొడుతూ, అనేకరకాలుగా బెదిరిస్తున్న ఉమాచాపధ ప్రాంత రాకేష్ భాయ్ మారుమనస్సు కొరకు. సుర్గాణ జిల్లాలోని 45 గ్రామాలలో కనీసం ఒక్క చర్చి, ఒక్క విశ్వాసి కూడా లేరు, ప్రార్థించండి. విశ్వాసంలో జారిపోతున్న వారందరి పునరు-జ్జీవం కొరకు.

**28**
**జూలై**
**గురువారం**

**పుట్టిన రోజు**

జాకబ్ ప్రదీప్ కుమార్, పాల్ ఆల్బర్ట్, డి. అబ్రహాం, శ్రీమతి గోమా గోవిందరాజ్

# కర్ణాటక
## కోలార్

### తిమ్మేష్ & కవిత

18 కొత్త గ్రామాలకు సువార్త. 43 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య. కొబ్బరి చెట్టు పై నుండి పడిన నవీన్‌కు దైవ కాపుదల. దైవకృపతో మంచి ఉద్యోగాలు పొందిన లక్ష్మీదేవమ్మ, రత్నమ్మలు.

ఈ ప్రాంతంలో, నిబద్ధతతో పరిచర్య చేయు వాలంటీర్‌ను లేక సువార్తికుని దేవుడు పంపుటకు. మన పరిచర్యలోని గొఱ్ఱెలను దొంగిలిస్తూ, పరిచర్యకు ఇబ్బందులు కలుగచేస్తున్న స్థానిక పాస్టర్‌ల కొరకు. క్యాన్సర్ వ్యాధి నుండి బాధపడుతూ డాక్టర్లు చేతులెత్తేయడంతో ఇంటికి చేరిన గౌరమ్మ స్వస్థత కొరకు.

## గౌరిబిదనూరు & మధుగిరి

### ఫ్రాన్సిస్ దురైసామి & జయంతి

జీవు పరిచర్య ద్వారా 12 గ్రామాలలోని 300 మందికి సువార్త. డాక్టర్లు క్లిష్ట ప్రసవం అని తేల్చినా దైవకృపతో సుఖప్రసవం పొందిన నేత్ర. కొడిగైపల్లి గ్రామంలో తమంతట తాము సువార్త పరిచర్య చేసిన మన విశ్వాసులు.

గర్భాశయ క్యాన్సర్ నుండి సత్యమ్మ స్వస్థత కొరకు. విశ్వాసంలో జారిపోతున్న వారి పునరుజ్జీవం కొరకు.

### అమాయకుల పక్షాన వ్యాజ్యమాడే దేవుడు

హిమాచల్ ప్రదేశ్‌లోని రాంపూర్ మిషన్ ఫీల్డ్‌లో నివసించే మన విశ్వాసి చింత భర్త చంద్రకాంత్, ట్రక్కు డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. అతను చాలా అమాయకుడు. ఏప్రిల్ చివరి వారంలో అతను వస్తు సరఫరా డ్యూటీపై వెళ్ళాడు. ఎవరో కావాలనే అతని ట్రక్కులలో మత్తుపదార్థాలు దాచి పెట్టారు. పోలీసుల తనిఖీలో అవి బయటపడటంతో, స్మగ్లింగ్ నేరం కింద అతన్ని అరెస్టు చేశారు. అతని కొరకు మన విశ్వాసులు ఎంతో భారంగా ప్రార్థించారు. కోర్టులో అతడు తన వాదనను వినిపించినప్పుడు, దైవ కృపతో 14 రోజులు గడవక ముందే అతనికి బెయిలు మంజూరు అయింది. అనుకున్న దానికంటే ముందుగానే, చంద్రకాంత్ జైలు నుండి విడుదల అయ్యారు. దేవునికి స్తోత్రం.

**29**
**జూలై**
**శుక్రవారం**

**పుట్టిన రోజు**
ఎ. రోజి, శ్రీమతి సుశీల మారక్

# ముగ్గడ్

## సునీల్ కుమార్ & టేకమ్ సంగీత

10 గ్రామాలకు క్రొత్తగా సువార్త, 50 మంది సువార్త విన్నారు. 5 కొత్త నిబంధనలను, 3 సంపూర్ణ బైబిళ్ళను పంచాం. మందుల ద్వారా స్వస్థత చేకూరని చిన్నారి రేష్మ కడుపు నొప్పి, ప్రార్థనతో తగ్గిపోయింది. ఆర్థిక భారం కారణంగా ఆగిపోయిన నాగమ్మ ఇంటి నిర్మాణం, దైవ కృపతో ఇంటి రుణం మంజూరు అయ్యింది. తీవ్ర నొప్పి నుండి ఆషా షైనీకి స్వస్థత.

క్రైస్తవునితో నిశ్చితార్థాన్ని వ్యతిరేకిస్తున్న ధనమ్మ బంధువులు. మోకాళ్ళవాపు నుండి పీషప్ప స్వస్థత కొరకు. సంగప్ప, అక్కమ్మల కుటుంబంలో శాంతి నెలకొనేందుకు.

# షిగ్గోన్

## సునీల్ కుమార్ & సంగీత సునీల్

10 గ్రామాలలోని 200 మందికి సువార్త. 10 క్రొత్త నిబంధనలను, 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. దైవ కృపతో, రెండు వారాల నుండి తప్పిపోయిన చిన్నారి బాలిక దొరికింది. దైవ సహాయంతో అప్పుల భారం నుండి భారతికి విడుదల. పార్శ్వపు పక్షవాతం నుండి స్వస్థత.

క్యాన్సర్ నుండి సుమ అనే బాలికకు, పక్షవాతం నుండి సవితకు స్వస్థత కొరకు, హీన రక్తపోటు, రక్తహీనత నుండి పార్వతి అనే గర్భిణి స్వస్థత కొరకు. 29 ఏళ్ల మంజూకు తగిన జీవిత భాగస్వామి లభించుటకు.

# గజేంద్రగడ

## మంజ్య నాయక్ & రత్న

రెండు గ్రామాలలోని 280 మంది కి సువార్త. 25 కొత్త నిబంధనలను, 5 సంపూర్ణ బైబిళ్ళను పంచాము. 85 మంది చిన్నారులు హాజరైన విబిఎస్ కార్యక్రమం ఆశీర్వాదకరమైంది. పక్షవాతం నుండి ఆనంద మోనిటర్‌కు స్వస్థత. దురాత్మబారి నుండి ఉమేష్‌కు విడుదల.

జైబోనాకు తగిన జీవిత భాగస్వామి లభించుటకు. హనుమవ్వకు బిడ్డలు కలగుటకు. రక్త క్యాన్సర్ నుండి ప్రతిభ స్వస్థత కొరకు. కల్మేష్‌కు ఉద్యోగం మంచి ఉద్యోగం లభించుటకు.

## 30 జూలై శనివారం

### పుట్టిన రోజు

శ్రీమతి చారుబెన్ క్రిస్టియన్,
శ్రీమతి భారతి మూర్తి, విక్టర్ పాల్‌రాజ్. వి.

## ఆంధ్రప్రదేశ్

## మదనపల్లి

### వెంకటేశన్ & శశికళ

2 కొత్త గ్రామాలలోని 68 మందికి సువార్త. మన విశ్వాసుల కొరకు, నాలుగు గ్రామాలలో రాత్రికాల విశ్వాసుల శిక్షణా కార్యక్రమం నిర్వహించాం.

భోగిటవారి పల్లి చర్చి నిర్మాణం కోసం కరుణాకర్ రెడ్డి స్థలం ఇచ్చుటకు. అడపలమాలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గారు మంజూరు చేసిన చర్చి, స్థల నిర్మాణ పత్రాలను తహసీల్దారు వారు మంజూరు చేయుటకు. ఈ ఫీల్డ్‌లో, ఆత్మల రక్షణ నిబద్ధత గల సువార్తికుల నియామకం జరుగుటకు. కిడ్నీ సమస్య నుండి గంగాదేవి స్వస్థత కొరకు.

## ధనుర్బాణాలు నుండి కాపుదల

ఒడిస్సాలోని రిమూలి మిషన్ ఫీల్డ్‌లోని అటవీ ప్రాంతంలో మన మిషనరీలు రాత్రి కూడికను నిర్వహిస్తున్నారు. ఆ రోజున నాలుగు నూతన కుటుంబ వాళ్ళ వారు కూడా ప్రార్థనకు హాజరయ్యారు. కూడిక ప్రారంభమైన తరువాత మన మిషనరీలను ఆ గ్రామస్తులు అడ్డుకుని ధనుర్బాణాలతో చంపుతామని బెదిరించారు. ఈ గొడవలో దగ్గరలోని కొంకణ గ్రామస్థులు సైతం చేరతారని గ్రహించిన మిషనరీలు, విశ్వాసులను బలపరిచి, భారమైన హృదయంతో అక్కడి నుండి వెనుదిరిగారు. ఆ మూకుమ్మడి దాడి నుండి, అర్ధరాత్రి అడవి ప్రయాణంలోనూ దేవుడు మన మిషనరీలను, వారి చిన్న పిల్లలను కాపాడారు.

## కుష్ఠ రోగికి స్వస్థత

మధ్యప్రదేశ్ రాష్ట్ర ధూల్‌కోట్ మిషన్ ఫీల్డ్‌లోని పిప్రి గ్రామస్తురాలైన జీను, గత 5 సంవత్సరాలుగా కుష్ఠ రోగంతో బాధపడుతున్నది. ఆమె కాళ్లు చేతులు కుళ్లిపోయి, దుర్వాసన వెదజల్లేవి. స్వస్థత కోసం ఆమె కుటుంబ సభ్యులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. మన మిషనరీలు తరచుగా ఆమెను దర్శించి, ఆమె కొరకు ప్రార్థించగా, దేవుడు ఆమెను పూర్తిగా స్వస్థపరిచారు. అవును, దేవుడు ఆనాటి నుండి నేటి వరకూ కుష్ఠరోగులను ప్రేమిస్తూ, వారిని స్వస్థపరస్తూ ఉన్నారు.

**31**
**జూలై**
**ఆదివారం**

**పుట్టిన రోజు**
డానియేల్ డేవిడ్. ఆర్.

## దామలచెరువు

### జాన్ డేవిడ్‌రాజ్ & జ్ఞానశేఖరి

అనేక గ్రామాలలో విబిఎస్ నిర్వహణ. చెడిపోయిన నడుపక్క, నిశ్చితార్థం, ప్రార్థన-దైవకృపతో దొరికిన మరొక మంచి సంబంధం. తన పిల్లలతో కలిసి బహుదూరం నుండి నడిచి ఆరాధనకు వస్తున్న జెమిమా, ప్రార్థన-దైవకృపతో తక్కువ ధరకే దొరికిన ద్విచక్ర వాహనం. పక్షవాతంతో మంచానపడిన రెడ్డివారి పల్లికి చెందిన లక్ష్మమ్మకు మనందరి ప్రార్థన ద్వారా స్వస్థత. తరచుగా అనేక సబ్జెక్టుల పరీక్షల్లో తప్పిపోయే నిరోషా అనే నర్సింగ్ విద్యార్థి, శిష్యత్వం శిక్షణ శిబిరానికి హాజరై, ప్రార్థనాపూర్వకంగా సిద్ధపడటంతో విశ్వవిద్యాలయ స్థాయి పరీక్షల్లో 75 శాతం మార్కులు సాధించింది. దురాత్మబారి నుండి లక్ష్మికి విడుదల కలిగింది

విబిఎస్‌ల ద్వారా విత్తిన దైవ వాక్యాలు ఫలించుటకు. పక్షవాతం నుండి ప్రభాకర్ స్వస్థత కొరకు. మద్యపాన బానిసత్వం నుండి జ్యోతమ్మ భర్త, విశ్వాసంలో వెనుతిరుగుతున్న ఆమె కూతురు, అల్లుళ్ళ కొరకు. మెదడులో కణితితో బాధపడుతున్న చంద్రు అనే పన్నెండేళ్ల బాలుని కొరకు. నీట్ పరీక్షలో రోహిణి ఉత్తీర్ణులు అవుటకు, ఆమె తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మ, నాయనమ్మలు క్రీస్తును అంగీకరించుటకు. క్రీస్తును అనుసరించకుండా తన భార్యను అడ్డుకుంటున్న బోయజు అనే విశ్వాసి పునరుజ్జీవం కొరకు. ఛాతినొప్పి నుండి జ్యోతి స్వస్థత కొరకు. శ్వేత, జాయ్ సుబాషినిలకు దైవభక్తి గల జీవిత భాగస్వాములు దొరుకుటకు.

## తమిళనాడు

## మేచెరి

### ధర్మరాజ్ & మరియా సెల్వి

క్రీస్తును స్మరిస్తూ పరీక్షలు చక్కగా వ్రాయగలిగిన షామారన్. దైవకృపతో అనసూయకు సుఖప్రసవం.

గర్భాశయ సమస్యలు నుండి సుకన్య స్వస్థత కొరకు. మణికందన్, రవి కుమార్, రాజ్ కుమార్, రాజీవ్ గాంధీ, పవిత్రల రక్షణార్థం.

# 377 మిషనరీ ఆల్బం

సహో. జె. జాన్ పాల్ హారిస్ గారు తమిళనాడులోని తిరునల్వేలి జిల్లాలో గల అరుదుగాలో 1972, నవంబర్ 23న జన్మించారు. ఆయన కీర్తిశేషులు శ్రీ ఇ. జె. జ్ఞాన శిగమొణి, శ్రీమతి జ్ఞాన పుష్పం గార్లకు జన్మించారు. జాన్ పాల్ గారు, ఇద్దరు సహోదరులు ఇద్దరు సహోదరిల మధ్యవానిగా జన్మించారు. వీరి తల్లిదండ్రులు ఎఫ్ఎంపిబి మొబిలైజేషన్ పరిచర్యలో మిషనరీలుగా పరిచర్య చేశారు.

అది 1990 క్రిస్మస్ నాటి తరుణం, జాన్ పాల్ గారి పదమూడేళ్ల సహోదరి నెల రోజుల నుండి మెదడు వాపు వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలో చేరి ఉన్నారు. ఆమె ఆసుపత్రిలో ఉండగానే వీరి పద్నాలుగేళ్ల సహోదరుడు కూడా అనారోగ్యం పాలై అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 1990 డిసెంబర్ 20న మృతిచెందారు. అదే సమయంలో జాన్ పాల్‌కు కూడా అనారోగ్యం వాటిల్లడంతో ఆయన తల్లిదండ్రులు, అన్నలు జాన్ పాల్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చాలని ఆలోచిస్తూ ఉండగా, ఒక ఎఫ్ఎంపిబి మిషనరీ వారి ఇంటికి వచ్చి అతని స్వస్థత కొరకు ప్రార్థించడం జరిగింది. దేవుడు వారి మొర విని జాన్ పాల్ గారికి స్వస్థత నిచ్చారు. దేవునికి తన జీవితాన్ని సమర్పించుకోవాలి అనే ఆలోచన ఆ సమయంలోనే జాన్ పాల్ గారికి కలిగింది. 1993లో తిరునల్వేలిలోని జాన్స్ కళాశాల యందు గ్రాడ్యుయేషన్ చదివే సమయంలో దైవ జ్ఞానంలో ఎదగడానికి తగిన విధమైన అవకాశాలను దేవుడు జాన్ కు కల్పించారు. ఇయు సహవాసం, హాస్టల్లోని ప్రార్థనా బృందం సహవాసం ఆత్మీయంగా ఎదగడంలో ఆయనకెంతో సహకరించాయి.

1994వ సంవత్సరంలో కన్యాకుమారిలోని వైఎంసిఎ ప్రాంగణంలో నిర్వహించబడిన యవనస్తుల కూడికకు జాన్ పాల్ గారు హాజరవడం జరిగింది. ఆ సదస్సులోని వక్త, పేతురు (యోహాను 21) వ్యక్తిత్వం, లక్షణాల గురించి పఠనం చేయిస్తున్నప్పుడు, జాన్ పాల్ గారికి తన సంపూర్ణ జీవితాన్ని పరిచర్యకు సంర్పిచుకోవాలి అనే విషయంపై స్పష్టత లభించింది. 1995 వ సంవత్సరంలో ఆయన "ఎఫికార్" లో చేరి, 9 నెలల పాటు సామాజిక అభివృద్ధి (నివాస మరియు ఆచరణాత్మక) పై శిక్షణ తీసుకున్నారు. ఆ తరువాత, జనవరి 1996లో మాల్టోల మధ్య పరిచర్య కై బర్వార్వ పంపబడ్డారు. ఆయన ఆ పరిచర్యను, వివిధ స్థాయిలలో 2002 వరకు నిర్వహించారు.

సహో. జాన్ పాల్ గారు, 2002 మే 20న సహోదరి డైసీగారిని పరిశుద్ధ వివాహం చేసుకున్నారు. డైసి గారు, శ్రీ దాసైయన్- శ్రీమతి లత గార్ల కుమార్తె. ఆమెకు ఇద్దరు అక్కలు, ఒక తమ్ముడు ఉన్నారు. 9వ తరగతి చదువుతున్నప్పుడు, ఆమె ఎఫ్ఎంపిబి వారి గాస్పల్ రథం కార్యక్రమాన్ని చూసి వారి క్యాంపుకు హాజరై, అదే రోజున తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించుకున్నారు. డిగ్రీ పట్టభద్ర విద్య పూర్తి చేసుకున్న అనంతరం, ఆమె ఎఫ్ఎంపిబిలో చేరి, ఉత్తరప్రదేశ్, ఝాన్సీలోని కల్వరి బైబిల్ పాఠశాల నందు బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు పరిచర్య పంథేని ఇంగ్లీష్ స్కూల్, జార్ఖండ్‌లోని స్త్రీ - పిల్లల పరిచర్యలు చేశారు.

సహోదరుడు జాన్ - డైసీ గార్లు, 2004 నుండి మే 2018 వరకు ఎఫ్ఎంపిబి వారి రాజ్ మహల్ క్రిస్టియన్ ప్రాథమిక పాఠశాల ప్రాజెక్ట్‌కై అవిరళ కృషి చేశారు. జూన్ 2018 నుండి దమ్మిని తమ ఔట్రీచ్ పరిచర్యగా చేసుకుని ఉన్నారు. ఇప్పుడు వారు దమ్మి ఫీల్డ్‌తో పాటు, రాజ్ మహల్ డెవలప్మెంట్ రీజియన్ కార్యకలాపాలను నిర్వహించడం కోసం 'చెపండి'లో నివసిస్తున్నారు. దేవుడు వీరిని ఇద్దరు కుమార్తెలతో ఆశీర్వదించారు. వీరి పెద్ద కుమార్తె, అనుగ్రహ మిరక్లిన్ హారిస్ 12వ తరగతి చదువుతుండగా, వీరి రెండవ కుమార్తె అర్పణ మిరక్లిన్ హారిస్ 9వ తరగతి చదువుతున్నది. ఈ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోండి.



**జాన్ పాల్ హారిస్ & డైసీ కుటుంబం**

# FINANCE DEPARTMENT




## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

ICICI - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

SBI - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

Indian Bank - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Venkatapuram

**Kindly contact us at: finance@fmpb.org, WhatsApp: 7904648270**

## FOR THE KIND ATTENTION OF SUBSCRIBERS AND SUPPORTERS

The Payment Gateway of State Bank of India through internet is enabled for the contributors of FMPB. You are requested to avail the facility to remit the money.

You are requested to inform the purpose for which the money you deposit through **FMPB SB COLLECT** website.

To enter the gateway, please type **'FMPB SB COLLECT Online subscription'** and provide other details to make your transaction complete. This will help us to know your identity immediately and respond quickly to send receipts and acknowledgements.




In google search type: **FMPB SB Collect**

it will show **State Bank Collect - Online SBI**

**Tick the box**

☑ (Click check box to proceed for payment)

**Proceed**

State of Corporate / Institution: Select **All India**

Type of Corporate / Institution:
Select **Religious Institutions**

**Go**

Religious Institutions Name: **Friends Missionary Prayer Band**

**Submit**

Select Payment Category: **Donations and subscriptions**

***Published by:*** S. Sutharsan Thomas Jeyaraj on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. Sutharsan Thomas Jeyaraj***